
## చంద్రబాబు ముఖ్యమంత్రి కావటం

# రాష్ట్ర ప్రజల అదృష్టం



### ఎస్.డి.ఎఫ్. రాష్ట్ర అధ్యక్షులు మాదిగాని గురునాథం

### ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో ఇచ్చిన గౌరవం మర్చిపోలేను

**చీరాల, ఆగస్టు 09, పెన్ పవర్**

అస్తవ్యస్తంగా ఉన్న రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని, రాష్ట్ర అభివృద్ధిని గాడిలో పెట్టగలిగిన సమర్థులు, మంచి విజన్ ఉన్న చంద్రబాబు వంటి మహోన్నత వ్యక్తి ముఖ్యమంత్రిగా రావడం, రాష్ట్ర ప్రజల అదృష్టం అని, చీ రాలకు చెందిన ప్రముఖ నేత, సోషల్ డెమోక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు మాదిగాని గురునా థం అన్నారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి, గురు నాథం పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా గురునాథం మాట్లాడు తూ, ఆదివాసి దినోత్సవ వేడు కలలో, వేదికపై చంద్రబాబు పక్కనే ఉండటం, చంద్రబాబు ఇచ్చిన గౌరవం జీవితంలో మ ర్చిపోలేనని అన్నారు. పార్టీలో కష్టపడే ప్రతి నాయకుడిని, కార్యకర్తను గుర్తుపెట్టుకుని, వారిని గౌరవించే గొప్ప సంస్కా రం ఉన్న మహోన్నత వ్యక్తిత్వం చంద్రబాబుకే సొంతం అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు హ యాంలో ఖచ్చితంగా, దేశంలో ని ఇతర రాష్ట్రాలకు ఆదర్శం గా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని తీర్చి దిద్దుతారన్న ఆశాభావాన్ని వ్య క్తం చేశారు.కార్యక్రమంలో పలు వురు ప్రజా ప్రతినిధులు, అధి కారులు, నాయకులు తదిత రులు పాల్గొన్నారు.

పెన్ పవర్
ప్రకాశం
బాపట్ల । । నెల్లూరు

## వింజమూరులో పారిశుధ్యంపై అధికారులపై ఆగ్రహం





**ఉదయగిరి, పెన్ పవర్ ఆగష్టు 9**

వింజమూరు లోని మేజర్ పంచాయతీ అనేక సమస్యల వలయంలో చుట్టిముట్టి ఉన్నాయని పంచాయతీ మీటింగ్ లో వార్డు సభ్యులు ఆందోళన చేశారు. సర్పంచ్ నల్గొండ్ల సృజన, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు రెడ్డి పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.వింజమూరు పంచాయతీలో ఎటు చుసిన పారిశుధ్యం తాండవం చేస్తుందని, సైడ్ కాలవలలో చెత్త పేరుకుపోయి, వాటర్ నిలిచిపోయి ఉండడం వలన దుర్గంధం వెదజల్లుతుందని వార్డు సభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చారు. ప్రధాన రహదారులు వెంబడి బ్లీచింగ్, ఫాగింగ్, చేయడం లేదని తద్వారా దోమలు విపరీతంగా పెరిగి రోగాల బారిన పడుతున్నారని వార్డు సభ్యులు పంచాయతీ అధికారులపై ధ్వజమెత్తారు. కొన్ని ప్రాంతాలలో వీధి లైట్లు సరిగా వెలగడం లేదని రాత్రి వేళలో చీకట్లో నడవాలంటే భయం భయంగా తిరుగుతున్నారని వారు వాపోయారు. ముఖ్యంగా జి బి కే ఆర్ కాలనీకి సంబంధించిన పారిశుధ్య, వీధిలైట్లు, సైడ్ కాలవలో నిలిచినటువంటి మురికి, ఓవర్ హెడ్ ట్యాంక్ క్లీనింగ్ వంటి అంశాలపై ఎంపీటీసీ సభ్యురాలు భవాని సభ దృష్టికి తీసుకువచ్చారు. ఇకనైనా పంచాయతీ అభివృద్ధికి సర్పంచ్ మరియు పంచాయతీ కార్యదర్శి కృషి చేయాలని వార్డు సభ్యులు డిమాండ్ చేశారు.

### అంబేద్కర్ విగ్రహ శిలాఫలకం

## ధ్వంసం చేయడం దారుణం

### బుర్రా మధుసూదన్ యాదవ్







**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 9**

విజయవాడ నడిబొడ్డున బాబా సాహెబ్ అంబేద్కర్ సామాజిక మహా శిల్పాన్ని జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తే కూటమి ప్రభుత్వం దాడి చేయడం దారుణమని కందుకూరు వైకాపా ఇన్చార్జి బుర్ర మధుసూదన్ యాదవ్ అన్నారు. శుక్రవారం అంబేద్కర్ విగ్రహానికి బుర్రా పాలాభిషేకం చేశారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ, కూటమి ప్రభుత్వం గురువారం రాత్రి అంబేద్కర్ విగ్రహ శిలా ఫలకాన్ని సుత్తులతో, ఇతర పరికరాలతో దాడి చేయడం దారుణమని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అయ్యాక అనేక మంది వైసీపీ నాయకులను కార్యకర్తలను చంపారని అన్నారు. ఇలాంటి వాటికి వైకాపా భయపడదని అన్నారు. టిడిపి అరాచక పాలనపై ఢిల్లీలో కూడా జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన తెలిపినట్లు గుర్తు చేశారు. ఇది రాజ్యాంగ నిర్మాతకు జరిగిన అవమానంగా భావిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా అంబేద్కర్ విగ్రహాలకు పాలభిషేకం చేసి, నిరసన కార్యక్రమం చేపట్టినట్లు మాజీ ఎమ్మెల్యే కందుకూరు నియోజకవర్గం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

### ఎస్టీల జీవితాలలో వెలుగు నింపడానికి

# రాష్ట్ర ప్రభుత్వం చర్యలు

### జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి








**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల ఆగస్టు 9**

ప్రపంచ ఆదివాసీల దినోత్సవం శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో ఘనంగా జరిగింది. తొలుత బాపట్ల పట్టణంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో కలెక్టర్ పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్, శాసనమండలి చీఫ్ విప్ కలిసి జ్యోతి వెలిగించారు. ఏకలవ్యుడు చెంచులక్ష్మి అంబేద్కర్ సేవాలాల్ మహారాజ్ వెన్నెల గంటి రాఘవయ్యల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎస్టీల అభివృద్ధికి ప్రభుత్వం ఉద్దేశించిన లక్ష్యాలు చేరుకునేలా అన్ని చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అన్నారు. దేశంలో 10 కోట్ల మంది ఎస్టీలు ఉంటే, రాష్ట్రంలో 30 లక్షల మంది, బాపట్ల జిల్లాలో వారి సంఖ్య 75 వేల మంది ఉంటారన్నారు. ఆదివాసీలు, నాగరికతను అందిపుచ్చుకున్న వారికి అవినాభావ సంబంధం ఉందన్నారు. ఆదివాసీల దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషదాయకమన్నారు. జిల్లా స్థాయి కార్యక్రమాన్ని జయప్రదంగా జరుపుకోవడం ఆనందదాయ కమన్నారు. ఆదివాసీలలో సికిల్ సెల్ ఎనిమియా నిర్మూలించడానికి 40 సంవత్సరాల లోపు వారికి కేంద్ర ప్రభుత్వం పరీక్షలు నిర్వహిస్తుందన్నారు. అంతరించిపోతున్న ఆయా జాతుల ప్రజలను పరిరక్షించడానికి దేశవ్యాప్తంగా వైద్య పరీక్షలు జరుగుతున్నాయన్నారు. జిల్లాలోనూ ఈ కార్యక్రమాన్ని పూర్తిచేస్తామన్నారు. 2040 సంవత్సరం నాటికి సికిల్ సెల్ ఎనిమియా రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఆధార్ కేంద్రాల ద్వారా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఆధార్ కార్డులు లేని ఎస్టీలందరికీ తక్షణమే కార్డులు అందజేస్తామన్నారు. జనన ధ్రువీకరణ పత్రం జారీకి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రభుత్వ వసతి గృహాలలో సమస్యలపై దృష్టి సారిస్తామన్నారు. ఇంటి నివేసిన స్థలాల పంపిణీ ప్రక్రియ ప్రభుత్వ ఆదేశాలు వరకు చేస్తామన్నారు. పదో తరగతిలో ఎస్టీల ఉత్తీర్ణత శాతం పెంచేలా చూస్తామన్నారు. ఎస్టీలు సమస్యలన్నిటిని గుర్తించి ఏడాదిలోగా పరిష్కరించడానికి అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. అభివృద్ధికి దూరంగా ఉన్న ఎస్టీలకు అభివృద్ధి సంక్షేమ, ఫలాలు అందించాల్సిన అవసరం ఉందని ఏపీ శాసనమండలి చీఫ్ విప్ ఉమారెడ్డి వెంకటేశ్వర్లు అన్నారు. ప్రతి ఒక్కరికి సమానంగా హక్కులు కల్పిస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషిని కొనియాడారు. జనాభా పెరుగుదలకు తగినట్టుగా వసతుల కల్పన లేకపోవడం బాధాకరమన్నారు. బాపట్ల జిల్లాలో అధిక సంఖ్యలో ఉన్న యానాది సామాజిక వర్గం అభివృద్ధికి అధికారులు కృషి చేయాలన్నారు. వలసదారులుగా ఉన్న కులాలను ఆదరించడానికి గతంలో ఆయన చేసిన కృషిని వర్ణించారు. ప్రత్యేకంగా ఎన్టీఆర్ కాలనీ నిర్మించిన విషయాలను ఆయన గుర్తు చేశారు. రాజ్యాంగాలో కల్పించిన హక్కుల ద్వారా ఎస్టీలు ఇప్పుడిప్పుడే విద్యావంతులై, అభివృద్ధి వైపు నడుస్తున్నారని వివరించారు. గిరిజనుల అభివృద్ధికి చేయూతనందిస్తామని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. ఎస్టీల హక్కులు, సంప్రదాయాలను కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. 50 సంవత్సరాలు నిండిన ఎస్టీలలకు పింఛన్ అందించే కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తామన్నారు. జిల్లా కేంద్రంలో గిరిజన భవనం ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎల్లప్పుడూ తోడుగా ఉంటారని చెప్పారు. అక్షరాస్యతతోనే దశలవారీగా అభివృద్ధి జరుగుతుందన్నారు. నవ సమాజానికి చాలా దూరంగా ఉన్న గిరిజనల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని చీరాల శాసనసభ్యులు ఎం మాల కొండయ్య తెలిపారు. టిడిపి ఆవిర్భావించిన తొలి నాళ్లలోనే చెంచుల కొరకు ప్రత్యేక కాలనీలను అప్పటి ముఖ్యమంత్రి దివంగత ఎన్టీఆర్ నిర్మించారని వివరించారు. గిరిజనుల కొరకు ప్రభుత్వం నిర్వహిస్తున్న పాఠశాలల్లో విద్యను సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలన్నారు. ఎస్టీల అభ్యున్నతికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేయూతనిస్తున్నారని వివరించారు. అధికారులు మంచి ఆలోచనలతో గిరిజనులకు సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు ఆర్డీవో జి రవీందర్ జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఇన్చార్జి అధికారి రాజా దిబోరా, గిరిజన నాయకులు మోహన్ కుమార్ ధర్మ, రాఘవయ్య, డి బ్రహ్మం, శివ శంకర ప్రసాద్, డి.రాము, ఎస్సీ నాయకులు చారువాక, తదితరులు పాల్గొన్నారు. అనంతరం గిరిజన నాయకులను అధికారులు సన్మానించగా, హాజరైన ప్రజా ప్రతినిధులను అధికారులు సత్కరించారు.

# మండల అభివృద్ధికి సహకరించండి

### ప్రజలకు ఇబ్బంది కలగనివ్వద్దు
### ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలి
### సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే ఇంటూరి

**గుడ్లూరు, పెన్ పవర్, ఆగస్టు 09**

అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరూ సమన్వయంతో కలసి పనిచేసి మండల అభివృద్ధికి సహకరించాలని స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి సర్వసభ్య సమావేశం ఎంపీపీ పులి రమేష్ అధ్యక్షతన, ఎంపీడీవో వై వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని, ప్రసంగించారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన అనంతరం తొలిసారి ఇంటూరి సర్వసభ్య సమావేశానికి హాజరయ్యారు. ఎమ్మెల్యే రాకతో మండల స్థాయి సమావేశం ఎంతో ఉత్సాహంగా కొనసాగింది. సమావేశం ప్రారంభించగా వివిధ శాఖల అధికారులు వారి శాఖలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని సమావేశంలో చదివి వినిపించారు. ఈ సమావేశంలో అధికులు విద్యుత్తు, నీటి విషయమై అధిక సమస్యలను సమావేశం ముందుకి తీసుకురాగాలీ, సంబంధిత అధికారులు వాటికి సంబంధించి వివరణను ఇచ్చుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ రామాయపట్నం పోర్టు, అనుబంధ పరిశ్రమల ఏర్పాటు ద్వారా త్వరలో భారీ ఎత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాలు రాబోతున్నాయని, తద్వారా వెనుకబడ్డ కందుకూరు నియోజకవర్గానికి ఎంతో మేలు జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. గుడ్లూరులో ప్రధానంగా ట్రాఫిక్ సమస్య వేధిస్తోందని తన దృష్టికి వచ్చినదని, పోలీసులు దీనిపై దృష్టి పెట్టాలని సీఐ మంగారావుకు ఎమ్మెల్యే సూచించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా గ్రామాల్లో ఎక్కడ నీటి సమస్య వచ్చినా, వెంటనే పరిష్కరించాలని ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. తాగునీటి పథకాలకు సంబంధించి బోర్లు, మోటర్లు రిపేర్లకు వచ్చినా, విద్యుత్ సమస్యలు ఎదురైనా నిర్లక్ష్యం వహించొద్దని అన్నారు. ఇంటింటికి కొళాయి ద్వారా సురక్షిత తాగునీరు అందించాలన్న మంత్రి నారా లోకేష్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలన్నారు. మండలంలో తగినంతమంది విద్యుత్ లైన్ మెన్లను నియమించడంతోపాటు లోవోల్టేజ్ సమస్యలు తీరుస్తామని ఎమ్మెల్యే నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. వర్షాకాలం రాబోతున్నందున పంచాయతీల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. 2014-19 సంవత్సరాల మధ్య పక్కా ఇళ్ళు నిర్మించుకున్న లబ్ధిదారులకు సంబంధించి, పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే క్లియర్ చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. మండలంలో డ్రిప్ ఇరిగేషన్ విధానాన్ని ప్రోత్సహించి, రైతులకు అవగాహన పెంచాలని వ్యవసాయ అధికారులను ఎమ్మెల్యే కోరారు. పంటల భీమా పథకం పైన కూడా అవగాహన పెంచాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో నాడు- నేడు పథకం కింద ప్రభుత్వ పాఠశాలల్లో అసంపూర్తి పనులకు వెంటనే ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులకు సూచించారు. పంచాయతీలకు విడుదలైన నిధులను పూర్తిగా ఖర్చుపెట్టకుండా, అత్యవసర పనులు కోసం కొంత మొత్తం నిల్వ ఉంచుకోవాలన్నారు. గత ప్రభుత్వంలో చేపట్టిన భూముల రీసర్వే ద్వారా రైతులకు అన్యాయం జరిగిందని ఎమ్మెల్యే నాగేశ్వరరావు అభిప్రాయపడ్డారు. కనీసం గ్రామసభలు పెట్టకుండా భూములను ఆన్లైన్ చేశారని, దానివల్ల రైతులు మధ్య వివాదాలు జరిగాయని చెప్పారు. అలాంటి చిక్కులను సరిచేయాలని రెవెన్యూ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఇంకా పలు సమస్యలు, ప్రభుత్వ అభివృద్ధి పథకాలపై ఎమ్మెల్యే ప్రసంగించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో వై. వెంకటేశ్వరరావు, తహశీల్దార్ స్వర్ణ, సీఐ మంగారావు, డీ.ఎల్.పీ.ఓ కృష్ణమోహన్, సర్పంచ్ పాలకీర్తి శంకర్, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.







## నీలకంఠేశ్వరస్వామి ఆలయ నిర్మాణ కార్యక్రమంలో పాల్గొన్న

# ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

### ఆలయ నిర్మాణానికి రూ:5 కోట్లు అంచనా -సహాయ సహకారాలు అందిస్తానన్న ఎమ్మెల్యే







**గుడ్లూరు, పెన్ పవర్, ఆగస్టు 09**

మండల కేంద్రమైన గుడ్లూరులో నీలకంఠేశ్వర స్వామి ఆలయ నిర్మాణ కార్యక్రమానికి శుక్రవారం గ్రామస్తులు శ్రీకారం చుట్టగా, అందులో భాగంగా, మొదటగా కృష్ణశిలతో నిర్మించే కార్యక్రమానికి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు హాజరై కొబ్బరికాయ కొట్టగా, పనులను ప్రారంభించారు. ఆలయ పూజారి ఎమ్మెల్యే కు శాలువాతో సత్కరించి, పూలమాల వేసి, స్వామివారి ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా నూతన ఆలయ నమూనాను ఎమ్మెల్యే పరిశీలించారు. స్తపతి సురేంద్ర, దేవాదాయ శాఖ ఏఈ మురళి లతో మాట్లాడి పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆలయ నిర్మాణానికి సుమారు 5 కోట్ల రూపాయల అంచనా వేసినట్లు గ్రామస్తులు ఎమ్మెల్యేకు తెలుపగా, నిర్మాణానికి సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భొమ్మిశెట్టి కాశి, సోమానాయుడు, సర్పంచ్ పాలకీర్తి శంకర్, నాయకులు పువ్వాడి వేణు, మేకపోతుల రాఘవులు, మేకల మాల్యాద్రి, బీజేపీ మండల అధ్యక్షులు ఇన్నమూరి ప్రమీల సుధాకర్, చిట్యాల సుధాకర్, కొండయ్యశెట్టి, రమణారెడ్డి, మేకపోతుల మాలకొండయ్య, రామాల జగన్, మహిళా కార్యకర్తలు రమణమ్మ, సుమతి, పద్మ, ఇంకా పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్‌లో భోజనం వడ్డిస్తున్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి మన్నేటి



**ఉదయగిరి, పెన్ పవర్. ఆగస్టు 9**

ఉదయగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఏర్పాటుచేసిన అన్నా క్యాంటీన్ టిడిపి నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ పలువురు పేద ప్రజలకు అన్నాన్ని వడ్డించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తన సొంత ట్రస్టు అయినా కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అన్నా క్యాంటీన్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఎన్నికలకు ముందు కూడా నిర్విరామంగా అన్న క్యాంటీన్ సేవలు కొనసాగాయని ఎన్నికల కారణంగా క్యాంటీన్ మూసి వేయడం జరిగిందని తెలిపారు. ప్రతిరోజు 700 మందికి పైచిలుకు అన్న క్యాంటీన్ ద్వారా భోజన సదుపాయాన్ని వినియోగించుకున్నారని అన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలోని పేద ప్రజలకు భోజన సదుపాయాన్ని కల్పించేందుకు నియోజకవర్గ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అన్న క్యాంటీన్ ని ఏర్పాటు చేశారని నియోజకవర్గంలోనీ పేద ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## అమరలింగేశ్వర స్వామి, చాముండేశ్వరి దేవి సన్నిధిలో బైరెడ్డి, దారపనేని




**పెన్ పవర్ పామూరు ఆగస్టు 09**

అమరావతిలో పవిత్ర పుణ్యక్షేత్రమైన అమరలింగేశ్వర స్వామి, బాల చాముండేశ్వరి దేవిని శుక్రవారం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి దర్శించుకున్నారు. రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురవాలని, పంటలు సమృద్ధిగా పండి రైతుల కుటుంబాలలో ఆనందాలు వెల్లి విరియాలని వారిరువురు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థాన కార్యనిర్వాహణ అధికారి గోపి దారపనేని చంద్రశేఖర్, బైరెడ్డి జయరామిరెడ్డిలకు స్వామివారి పట్టు వస్త్రం, స్వామివారి తీర్థ ప్రసాదాలు, స్వామివారి చిత్రపటాలు అందజేశారు.

## పొదిలిలో నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న కందుల

**పొదిలి, పెన్ పవర్ ఆగస్టు 9**

పొదిలి పట్టణంలో శుక్రవారం నాడు జరిగిన ఒక నిశ్చితార్థ వేడుకల్లో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి పాల్గొన్నారు రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి వరికుంట్ల అనిల్ కుమార్ సోదరి నిశ్చితార్థ వేడుకలు పట్టణంలోని మంజునాథ ఫంక్షన్ హాల్ లో ఎంతో అట్టహాసంగా, వైభవంగా నిర్వహించారు ఆయా వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అనిల్ సోదరి, మరియు వరుడు నీ ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తో పాటు ఆయన తనయుడు, తెలుగుదేశం యువ నేత కందుల విగ్నేష్ రెడ్డి, మండల దేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కాన్పులు వైద్యశాలలోనే సురక్షితం

### మెడికల్ ఆఫీసర్ సాయి ప్రియాంక -30 మంది గర్భవతులకు వైద్య పరీక్షలు





**గుడ్లూరు, పెన్ పవర్, ఆగస్టు 09**

వైద్యశాలలో మాత్రమే కాన్పులు జరగాలని, అవి సురక్షితమని, ఇంటి దగ్గర కాన్పులు ప్రమాదకరమన్నారు. గ్రామీణ ప్రాంత గర్భవతులు మీ ప్రాంత ఆశా కార్యకర్తలు, ఏ.ఎన్.ఎం లు, ఎం.ఎల్.హెచ్.పీ ల సహకారం తీసుకోవాలని, కాన్పు సమయం ముందుగా 108 వాహనం ద్వారా హాస్పిటల్స్ లో చేరాలని మెడికల్ ఆఫీసర్ ఎల్.సాయి ప్రియాంక సూచించారు. స్థానిక మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ గర్భవతుల పరీక్ష కార్యక్రమం శుక్రవారం జరిగినది. ఈ కార్యక్రమంలో మొత్తం 30 గర్భవతు లకు వైద్యాధికారి డాక్టర్ సాయి ప్రియాంక పరీక్షలు జరిపి, మందులను అందజేశారు. రక్త పరీక్షలలో రక్త హీనత ఉన్న ముగ్గురికి రక్తాభివృద్ధికి ఐరన్ సుక్రోజ్ ఇంజెక్షన్ లు ఇవ్వడం జరిగినదన్నారు. అనంతరం గర్భవతులను అందరినీ సమావేశ పరచి వారికి ఆరోగ్య విద్య ను బోధించడం జరిగినదన్నారు. ముఖ్యంగా గర్భవతులు పోషకాహార విలువలు ఉన్న ఆహారం తీసుకోవాలని, అంగన్వాడి కేంద్రం ద్వారా ఇస్తున్న ఆహార పోషకాలును క్రమం తప్పకుండా తీసుకుంటే గర్భవతికి మంచి ఆరోగ్యం లభిస్తుందని వారికి ఆరోగ్య సూచనలను వైద్యాధికారిణి అందించారు. అనంతరం గర్భవతులందరికీ అరటిపండ్లు, వేరుశనగముద్దలను వైద్యాధికారిణి అందజేశారు. ఈ కార్యక్రమంలో సీ.హెచ్.ఓ భాస్కరరావు, ఆశా కార్యకర్తలు, ఏ.ఎన్.ఎంలు, ఎం.ఎల్.హెచ్.పీ లు, హెల్త్ అసిస్టెంట్లు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# టీటీడీ ఉద్యోగులపై వేధింపులు మానుకోవాలి

### తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి డిమాండ్



**పెన్ పవర్ - తిరుపతి, ఆగస్టు 09**

టీటీడీలో పని చేస్తున్న దాదాపు 50 మందికి పైగా ఇంజినీరింగ్, ఇతర శాఖల ఉద్యోగులకు స్టేట్ విజిలెన్స్ విభాగం షోకాజ్ నోటీసులు ఇవ్వడం దుర్మార్గమని తిరుపతి పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మద్దిల గురుమూర్తి అన్నారు. ఇది ఉద్యోగస్తుల్ని బెదిరించడమే అని ఆయన పేర్కొన్నారు. తక్షణం ఉద్యోగులపై వేధింపులు మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యోగులెవరూ ఆందోళన చెందొద్దని, మీ పార్లమెంట్ సభ్యుడిగా ఎల్లవేళలా అండగా వుంటానని ఆయన భరోసా ఇచ్చారు. టీటీడీ ఉన్నతాధికారులు, కూటమి ప్రభుత్వం ఉద్యోగుల వేధింపు విధానాల్ని మానుకోకపోతే పార్లమెంట్ దృష్టికి తీసుకెళ్లడానికి కూడా వెనుకాడనని ఆయన హెచ్చరించారు.

**ఎవరిపై కోపంతో ఎవర్ని వేధిస్తున్నారు?...:** రాజకీయంగా ప్రత్యర్థులమైన తమపై కోపంతో, ఉద్యోగుల్ని వేధించడం హేయం అని ఆయన అన్నారు. నెల రోజులుగా విజిలెన్స్ విభాగం టీటీడీలో అణువణువునా శోధించారన్నారు. అయినప్పటికీ కొండను తవ్వి ఎలుకను కూడా పట్టుకోలేకపోయారని ఆయన అన్నారు. ప్రభుత్వ పెద్దల మెప్పు కోసం విజిలెన్స్ అధికారులు టీటీడీ ఉద్యోగుల్ని అవమానించేలా, కించపరిచేలా నోటీసులు ఇచ్చారన్నారు. శ్రీవారి దర్శనానికి వచ్చే కోట్లాది మంది భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా, ప్రపంచంలోనే అత్యున్నత ప్రమాణాలతో నడుస్తున్న సంస్థ టీటీడీ అని అన్నారు. ఇందుకు కారణం ఉద్యోగుల నిబద్ధతే అని ఆయన ప్రశంసించారు. వారి సేవల్ని దృష్టిలో పెట్టకుని మా నాయకుడు భూమన కరుణాకరరెడ్డి టీటీడీ చైర్మన్‌గా దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న ఉద్యోగుల ఇళ్ల స్థలాల కల నెరవేర్చిన ఘనత తమ ప్రభుత్వానికి చెందుతుందన్నారు. అలాగే చిరు ఉద్యోగులకు జీతాలు పెంచి, వారికి న్యాయం చేశారని ఆయన తెలిపారు. అయినప్పటికీ టీటీడీ ఉద్యోగుల్లో మెజార్టీ ఓటర్లు కూటమికి ఏదో ఆశించి అండగా నిలిచిన పుణ్యానికి బహుమానంగా వేధింపులు ఇస్తారా? అని ఆయన నిలదీశారు. టీటీడీ ఉద్యోగులకు అండగా వుంటా. కొత్త ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యంలో అనూహ్యంగా వేధింపులను ఎదుర్కొంటున్న టీటీడీ ఉద్యోగులకు అండగా వుంటానని, ఎవరూ భయపడొద్దని ఆయన భరోసా ఇచ్చారు. ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఇప్పటికైనా టీటీడీ, ప్రభుత్వ తీరు మారకపోతే పార్లమెంట్‌లో గళమెత్తుతానని ఆయన హెచ్చరించారు.

## పువ్వాడి వెంకటేశ్వర్లుకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎంపీటీసీ ఆకుపాటి

**పెన్ పవర్ పామూరు ఆగస్టు 9**

పామూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, సీనియర్ రాజకీయ నాయకులు, క్రమశిక్షణకు మారుపేరైన పువ్వాడి వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలు స్థానిక శేషమహల్ ఆవరణలో టిడిపి యువ నాయకులు, పట్టణ రెండో ఎంపీటీసీ, డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ టిడిపి నాయకులు నీరుకట్టు నాయబ్ రసూల్ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా జన్మదినోత్సవ కేకును కట్ చేసి పువ్వాడికి తినిపించి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, నీరుకట్టు రసూల్ పలువురు టిడిపి నాయకులు మరియు ఆకుపాటి మిత్రబృందం పాల్గొన్నారు.



## ఆలూరి వివాహ వేడుకలో ఎమ్మెల్యే ఇంటూరి



**వలేటివారిపాలెం పెన్ పవర్ ఆగస్టు 9**

పోకూరు గ్రామంలో ఆలూరి వారి వివాహ వేడుకకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హాజరైయ్యారు . ఆలూరి రాములు-జయమ్మ దంపతుల కుమారుడు శ్రీను - ఉమ నూతన దంపతులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఆయన వెంట టిడిపి నాయకులు ఘట్టమనేని లక్ష్మీనరసింహం, తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు నూతన సీఐగా బాధ్యత స్వీకరణ




**నెల్లూరు,పెన్ పవర్. ఆగస్టు 9**

ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గా జి గంగాధర్ రావు బాధితులను స్వీకరించారు. శుక్రవారం సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు ముత్యాలరావు విశ్వనాధ రెడ్డి సూర్యప్రకాశ్ రెడ్డి శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. స్టేషన్ పరిధిలోని పూర్తి వివరాలను అడిగి తెలుసుకొని తమ సర్కిల్ పరిధిలోని శాంతి భద్రతులను పర్యవేక్షించేందుకు పనిచేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు ఉన్నారు.

## వింజమూరులో అన్న క్యాంటీన్ ప్రారంభించిన నాయకులు

### ఎమ్మెల్యే కాకర్ల సురేష్ దాతృత్వంతో అన్న క్యాంటీన్ ప్రారంభం




**ఉదయగిరి, పెన్ పవర్.ఆగస్టు 9**

ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ దాతృత్వంతో వింజమూరు మండల కేంద్రంలో అన్న క్యాంటీన్ ను మాజీ జడ్పీ చైర్మన్ చంచల బాబు యాదవ్, ఉదయగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ చంద్ర మధుసూదన్ రావు, మాజీ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టుకూరు చిరంజీవి రెడ్డి, దుత్తలూరు మాజీ ఎంపీపీ శ్రీ కుర్తి రవీంద్రబాబు అన్న క్యాంటీన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుంచి కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిర్విరామంగా అనేక రకాల సేవా కార్యక్రమాలను శాసనసభ్యులు కాకర్ల సురేష్ చేపట్టారు అన్నారు. అందులో భాగంగానే ఎంతోమంది నిరుపేదలకు ప్రతిరోజు 700 మందికి అన్నా క్యాంటీన్ ధర అన్న క్యాంటీన్ ద్వారా నిరుపేదలకు అన్నం పెట్టిన నాయకుడు కాకర్ల సురేష్ అని ఆయన చేసిన సేవలను గురించి కొనియాడారు.

## చేనేతలకు సియం వరాల జల్లు

### - సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన-బట్టు



**భట్టిప్రోలు,పెన్ పవర్ ఆగస్టు 9**

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు చేనేత కార్మికులకు ప్రకటించిన వరాలపట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నట్లు వేమూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు, అద్దేపల్లి భట్టిప్రోలు పద్మశాలియ బహూత్తమ సంఘం అధ్యక్షులు బట్టు మల్లికార్జున రావు తెలిపారు. ఈ సందర్భంగా భట్టిప్రోలు ఆయన విలేకరులతో మాట్లాడుతూ చేనేత కార్మికులకి ఆరోగ్య భీమా,గృహ నిర్మాణ పథకం, కింద అదనంగా రూ 50వేలు,జీఎస్టీ తొలగింపు,200 యూనిట్లు వరకు విద్యుత్ ఫ్రీ,అలాగే చేనేత వస్త్రాలు ధరించాలని,చేనేత పరిశ్రమకు, కార్మికులకు ప్రభుత్వం చేయూతనిస్తుందని కూటమి ప్రభుత్వం ప్రకటించడం పట్ల మల్లికార్జునరావు ఆనంద వ్యక్తపరిచారు.

### 11 న బాపట్ల జిల్లా స్థాయి

## చదరంగం పోటీలు

**బాపట్ల పెన్ పవర్ ఆగస్ట్ 09**

ఈ నెల 11న ఆదివారం ఉదయం 9 గంటలకు బాపట్ల లిటిల్ ఏంజెల్స్ స్కూల్ నందు. అండర్ 13 బాల బాలికలకు జిల్లా స్థాయి చదరంగం పోటీ నిర్వహిఇస్తున్నట్లు జిల్లా చెస్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ టి. నరేష్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ సూరా. విజయ బాబు తెలియజేశారు. ఈ పోటీలలో ప్రథమ ద్వితీయ స్థానాల్లో గెలుపొందిన బాల బాలికలు శ్రీకాకుళంలో జరుగు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. పోటీల్లో పాల్గొనదలచిన వారు ఎంట్రీ ఫీజు 200 రూపాయలు. www.apchess.org ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోగలరు. బాల బాలికలు చదరంగం కిట్లు జనన ధృవీకరణ పత్రములతో హాజరు కావలసిఉన్నది. ది 01.01. 2011 తరువాత జన్మించిన వారు మాత్రమే పోటీలకు అర్హులు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా లిటిల్ ఏంజిల్స్ పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ గంట అభినవ్ విచ్చేయుదురు. వివరములకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 94 93 50 15 0 6, 93 93 65 64 32.

## దుండగులను వెంటనే అరెస్టు చేయాలి

### నూతన సీఐకు సూచించిన ఎమ్మెల్యే ఇంటూరి



**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 9**

గత రెండు రోజుల క్రితం పట్టణంలోని శ్రీ అంకమ్మ తల్లి దేవాలయం ఎదురుగా ఉన్న శ్రీ అంకమ్మ తల్లి టీ స్టాల్ ను దగ్ధం చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐ వెంకటేశ్వరరావుకు సూచించారు. సిఐగా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వరరావు మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి పట్టణంలో శాంతిభద్రతలు పరిరక్షించాలని శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా సరే సహించే ప్రసక్తి లేదని ఇంటూరి సూచించారు శాంతి భద్రతలపై పోలీసులు ఉక్కు పాదం మోపాలని శాంతి భద్రతల విషయంలో పార్టీలకు అతీతంగా పోలీసులు పని చేయాలని సూచించారు. టీ స్టాల్ దగ్ధం చేసిన దుండగులను వెంటనే అరెస్ట్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. టీ స్టాల్ దగ్ధం కేసులో దుండగులను వెంటనే పట్టుకుంటామని సీఐ వెంకటేశ్వరరావు ఎమ్మెల్యే ఇంటూరికి తెలిపారు.

## ఐదవ రోజుకు చేరిన శ్రావణ మాస పూజలు



**భట్టిప్రోలు,పెన్ పవర్ ఆగస్టు 9**

పరమ పవిత్రమైన శ్రావణమాసం సందర్భంగా ఇంటింటా మూక పంచశతి లోని ఆర్యా శతకము, కనకధారా,రుద్ర కవచము, అచ్యుతాష్టకం పారాయణ కార్యక్రమం జరుగాయని అరుణ కుమారి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐదవ రోజు శుక్రవారం పులికొండ అక్కేశ్వర ప్రసాద్-దేవసేన ఆండాళ్ దంపతుల స్వ గృహములో పూజ నిర్వహించారన్నారు. కంచి కామాక్షమ్మ ఆరాధన మరియు గణపతి పూజ, సత్సంగము జరిగాయి. కంచి కామాక్షమ్మ లీలలు అమోఘం, అద్భుతమని, అమ్మకు శనివారము మరియు బుధవారము చందనోత్సవం జరుగుతుందన్నారు. అది చాలా విశేషమైనదని,ఆ చందనోత్సవాన్ని చూడటానికి రెండు కళ్ళు చాలవన్నారు. అమ్మవారికి పూజలు, కైంకర్యాలు,ఉత్సవాలు అన్నీ కూడా దూర్వాస మహాముని నిర్ణయముతో జరిగేవి ఇప్పుడు జరుగుచున్నవన్నారు. మతసామరస్యం లేని ఆలయం,ముస్లిములు గానీ క్రైస్తవులు గాని వైష్ణవులు గాని శైవులు కానీ ఏ ఉత్సవం లో ఊరేగింపు జరుపుకున్న అమ్మవారి ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేసి వెలతారు. ఎక్కడ లేని విశేషము ఈ కంచిలో మాత్రమే అమ్మ సన్నిధిలో జరుగుతుందని శుక్రవారం ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి అరుణ కుమారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంను నిర్వాహకులు మాటూరు స్వరూప రాణి, మానేపల్లి శైలజ కుమారి, మద్దుల నళిని మాటూరు గృహలక్ష్మి మరియు సభ్యులు బూరెల ధనలక్ష్మి, ఆత్మూరి సునీత, బూర్లె హేమపద్మ యండూరి సూర్యప్రభ, పొన్నూరు లక్ష్మీ కుమారి,చేబ్రోలు పద్మావతిపుల్లారావు,దాసరి అరుణ మరియు ఇతర సభ్యులు భక్తులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# టీ ఇస్తే టీ కొట్టు తగలబెడతారా..?

### బుర్రా మధుసూదన్ యాదవ్











**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 9**

తనకు, మానుగుంట మహీధర్ రెడ్డికి టీ ఇస్తున్నారని నెపంతో టీ కొట్టును టిడిపి వారు కక్షపూరితంగా తగలబెట్టారని మాజీ ఎమ్మెల్యే, కందుకూరు వైకాపా ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పట్టణంలోని శ్రీ అంకమ్మ తల్లి దేవాలయం ఎదురుగా ఉన్న శ్రీ అంకమ్మ తల్లి టీ స్టాల్ ను దుండగులు దగ్ధం చేసిన సంగతి తెలిసిందే. శుక్రవారం బుర్ర మధుసూదన్ సంఘటన స్థలాన్ని పరిశీలించి నిర్వాహకుడు మునగల కృష్ణారెడ్డి, రాజశేఖర్ రెడ్డి లను పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం బుర్రా మీడియాతో మాట్లాడుతూ కావాలనే కక్షపూరితంగా చేశారని అన్నారు. పేదలపై ఇలాంటి పిరికిపంద చర్యలు మంచి పద్ధతి కాదని అన్నారు. కృష్ణారెడ్డి కుటుంబానికి తాము అండగా ఉంటామని చెప్పారు. ఇలాంటి దుచ్చర్యలకు తాము భయపడమని న్యాయం కోసం పోరాటాలు, ఉద్యమాలు చేస్తామని బుర్రా అన్నారు. టీ కొట్టు పైన ఆధారపడి జీవిస్తున్న కృష్ణారెడ్డి కుటుంబం రోడ్డున పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కొండూరి వసంతరావు, తోకల కొండయ్య, ఆవుల మాధవరావు, చీమల వెంకటరాజా, గంగిరెడ్డి, రామకృష్ణారెడ్డి, మాధవరెడ్డి, వెంకారెడ్డి, జాజుల కోటేశ్వరరావు, ముప్పవరపు కిషోర్, పిడికిటి శంకర్, పాశం కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ కళాశాలలో ప్రథమ సంవత్సరం బిటెక్ ఓరియంటేషన్ కార్యక్రమం

### విద్యార్థుల భవిష్యత్తు ముఖ్యం. డి.బి.ఎస్.






**కావలి పెన్ పవర్ ఆగస్టు 9**

కావలి పట్టణంలో స్థానిక మద్దూరుపాడులో ఉన్న డి.బి.ఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ప్రథమ సంవత్సరం ఓరియంటేషన్ కార్యక్రమాన్ని కాలేజీ వ్యవస్థాపకులు ఘనంగా నిర్వహించారు. అనంతరం కళాశాల చైర్మన్ దాంశెట్టి శ్రీనివాస్ నాయుడు మాట్లాడుతూ, దేశ అభివృద్ధిలో ఇంజనీరింగ్ విద్యార్థుల బాధ్యత కీలకమైనదని తెలిపారు శుక్రవారం కళాశాల ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ, ఇంజనీరింగ్ లో ప్రథమ సంవత్సరం నుండి విద్యార్థులు ఒక ప్రణాళిక ప్రకారం విద్య సాధన చేయాలని ప్రతి విద్యార్థికి విద్య ఆస్తి అని ఆవిద్యార్థి ఉన్నత చదువులు చదివి మంచి భవిష్యత్తును పొందాలని వారు తెలిపారు. అలాగే కళాశాలలో విద్యార్థులకు సాంకేతిక విద్యలో మంచి ప్రావీణ్యత గల అధ్యాపకులచే మరియు అత్యాధునికమైన ల్యాబ్ సౌకర్యంతో డిజిటల్ లైబ్రరీ, మరియు విశాలమైన క్రీడామైదానం అందుబాటులో ఉన్నాయని ప్రతి ఒక్క విద్యార్థి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నిర్దిష్ట లక్ష్యం సాధన దిశగా ఉజ్వల భవిష్యత్తును విద్యార్థులు అలవర్చుకోవాలని తెలిపారు. కళాశాల కరస్పాండెంట్ దాంశెట్టి సుదీర్ నాయుడు మాట్లాడుతూ, విద్యార్థుల్లో సృజనాత్మకమైన విద్య వారి మేధస్సును పెంచుతుందని, ఉద్యోగ సాధనకు విద్య ఎంతో అవసరమని ప్రతి విద్యార్థి ఉద్యోగమే లక్ష్యముగా, విద్యాభ్యాసం కొనసాగించాలని తెలిపారు. 100% ఉద్యోగ కల్పనే లక్ష్యంగా డి.బి.ఎస్ కళాశాల పనిచేస్తుందని, ఇంతవరకు డి.బి.ఎస్. కళాశాల నుండి ఎంతోమంది విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు బహుళ జాతీయ కంపెనీలలో ఇంజనీర్లుగా, సాఫ్ట్వేర్లుగా స్థిరపడి మంచి ఉన్నత స్థాయిలో ఉండడం ఎంతో గర్వించదగ్గ విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. టీ.వీ. రావు కళాశాల పరిపాలన అధికారి జి. రమేష్ బాబు, అన్ని విభాగాల అధిపతులు అధ్యాపకులు, అధ్యాపకకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

### విద్యార్థులు బంగారు భవిష్యత్తు

## దుర్వసనాలకు దూరంగా ఉండాలి

**పొన్నూరు పెన్ పవర్ ఆగస్టు 09**

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండటం ద్వారా విద్యార్థులు బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని డాక్టర్ షేక్ ఫిరోజ్ ఖాన్ పిలుపునిచ్చారు. స్థానిక పిబిఎన్ కళాశాల నందు ఎన్ ఎస్ ఎస్ యూనిట్ వన్ అండ్ టూ వారి ఆధ్వర్యంలో శుక్రవారం మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన సదస్సు జరిగింది. పిబిఎన్ కళాశాల ప్రిన్సిపల్ నన్నపనేని శివకుమారి అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ ఫిరోజ్ ఖాన్ మాట్లాడుతూ భవిష్యత్తులో మంచి పౌరులుగా ఉన్నత స్థానాలకు ఎదిగేందుకు కళాశాల చదువు ఎంతో ప్రాముఖ్యత కలిగిందని ఆ సమయంలో దుర్వసనాలకు మాదకద్రవ్యాలకు బానిసలుగా మారడం వల్ల విద్యార్థులు భవిష్యత్తును అంధకారంలోకి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. గుంటూరు జిల్లా యువజన సేవా విభాగం సూపరింటెండెంట్ సిహెచ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండటం ద్వారానే చదువుపై ఆసక్తి పెరుగుతుందని తద్వారా తల్లిదండ్రుల కలలకు సహకారం చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. పొన్నూరు ఏ ఎస్సై శివకుమార్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలుగు . దుష్పరిణామాల గురించి విద్యార్థిని




విద్యార్థులకు వివరించడం జరిగింది. జీవితంలో విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని దాన్ని సరైన మార్గంలో తీసుకొని పోవడం ద్వారా మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవచ్చు అన్నారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై. విద్యార్థిని విద్యార్థుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎన్ శివకుమారి ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్లు డి మల్లేశ్వరరావు జె. రుయ్ దాస్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కందుకూరు సీఐగా వెంకటేశ్వరరావు భాధ్యతలు స్వీకరణ



**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 09**

కందుకూరు సర్కిల్ నూతన సీఐగా వెంకటేశ్వరరావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సంధర్భంగా నూతన సీఐ కు ఎస్సైలు, సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం సీఐ తన సిబ్బందితో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. స్టేషన్ పరిధిలో గల పూర్తి విషయాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్లో గల పూర్తి గదులను, స్టేషన్ వెలుపలి ప్రాంతాన్ని పరిశీలన చేశారు. సీఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తన సర్కిల్ పరిధిలో శాంతి భద్రతలను పరిరక్షించేందుకు, ట్రాఫిక్ సమస్య నియంత్రణ విషయంలో రాజీ లేకుండా పనిచేస్తామన్నారు. ప్రజలకు మెరుగైన న్యాయపమైన సేవలను అందించేందుకు చర్యలు తీసుకుంటానని, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టిసారిస్తామన్నారు. పేకాట, ఇసుక, పీడీఎస్ అక్రమ రవాణాకు సంబంధించి ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించే ప్రసక్తే లేదని సీఐ అన్నారు.

## సెప్టెంబర్ 14 జాతీయ లోక్ అదాలత్

**పొన్నూరు పెన్ పవర్ ఆగస్టు 09**

పొన్నూరు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 14 న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు మండల న్యయప్రాధికార సంస్థ ఛైర్పర్సన్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం.అంజనీ ప్రియ ఒక ప్రకటనలో తెలిపారు. కావున పొన్నూరు కోర్టు పరిధిలోని కక్షి దారులు ఈ జాతీయ లోక్ అదాలత్ లో రాజీ పడదగిన క్రిమినల్ కేసులు,సివిల్ కేసులు,చెక్ బౌన్స్ కేసులు,కుటుంబ తగాదాల కేసులు,బ్యాంక్ కేసులు, ప్రీ లిటిగేషన్ కేసులు రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకోవచ్చు అని అన్నారు. తద్వారా సమయం,డబ్బు ఆదా అవుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## మాజీ మంత్రి బాలినేనిని కలిసిన దద్దాల



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్ ఆగస్టు 9**

మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డిని వైసీపీ కనిగిరి నియోజకవర్గ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ శుక్రవారం హైదరాబాదులోని బాలినేని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా కనిగిరి నియోజకవర్గంలో వైసీపీ బలోపేతానికి కృషి చేయాలని, కార్యకర్తలకు అండగా ఉండాలని దద్దాల నారాయణ యాదవ్ కు బాలినేని సూచించారు. అనంతరం తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు. బాలినేనిని కలిసిన వారిలో గొబ్బిళ్ళ శ్రీను, దాసరి మురళి, రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

## ఎస్ఐలు నియామకం

**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 9**

కందుకూరు పట్టణ ఎస్ఐ గా మరిధి నాయుడు ను నియమించారు. నెల్లూరు జిల్లా దగదర్తి పీఎస్ నుండి కందుకూరు పట్టణ స్టేషనుకు బదిలీ చేశారు. కందుకూరు రూరల్ ఎస్ఐ గా బాల మహేంద్ర నాయక్ ను నియమించారు. వలేటివారిపాలెం పీఎస్ నుండి కందుకూరు రూరల్ స్టేషనుకు బదిలీ అయ్యారు.

## పత్తి పంట పై అవగాహన కార్యక్రమం

**పెద్ద దోర్నాల పెన్ పవర్ ఆగస్టు 9**

మండలం లోని జమ్మిదోర్నాల గ్రామం లో ఆహారం మరియు పోషకహర భద్రత -ప్రత్తి పంట పై అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ పత్తి లో సమగ్ర సస్య రక్షణ లో భాగంగా గులాబీ రంగు పురుగు రాకుండా ముందు గా లింగాకర్షక బుట్టలు ఎకరానికి 10 చొప్పున ఏర్పాటు చేయాలనీ, వేపానూనె గింజల కాషాయం, వేప నూనె పంట పై పిచికారీ చేయాలనీ తెలిపారు. అలాగే రైతులు సాగు చేసిన ప్రత్తి పైరు ఈ పంట నమోదు చేసుకోవాలని రైతులకు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో గ్రామ వ్యవసాయ సహాయకులు డి. హరిజన నాయక్ పాల్గొన్నారు.



# వారంతా ఒంగోలులోని సి.ఎస్.ఆర్.శర్మ కళాశాల విద్యార్ధులు...

**ఆరు పదులకు చేరువలో ఉన్న వారంతా ఒక్కసారిగా యువకులుగా మారారు..**

**కళాశాలలో చేసిన అల్లరి పనులు...ఘనకార్యాలను నెమరు వేసుకున్నారు...**

**ఒక్కసారిగా అందరూ గతంలోనికి వెళ్లారు..ఆ పాత మధురమై రోజులను మనం చేసుకున్నారు...**

**తమ విద్యనందించిన గురువులను ఘనంగా సత్కరించి తమ గురుభక్తిని చాటుకున్నారు..**







**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, ఆగస్టు,9**

ఒంగోలులోని సి.ఎస్.ఆర్.శర్మ కళాశాల విద్యార్ధులు ఆరు పదులకు చేరువలో ఉన్న వారంతా ఒక్కసారిగా యువకులుగా మారి,కళాశాలలో చేసిన అల్లరి పనులు ఘనకార్యాలను నెమరు వేసుకున్నారు.ఒక్కసారిగా అందరూ గతంలోనికి వెళ్లి ఆ పాత మధురమై రోజులను గుర్తు చేసుకున్నారు.తమకు విద్యనందించిన గురువులను ఘనంగా సత్కరించి తమ గురుభక్తిని చాటుకున్నారు.ఒంగోలు శర్మ కళాశాలలో 1975 నుంచి 78 వరకు బీఏ చదివిన విద్యార్ధులంతా శుక్రవారం కళాశాలలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు.దాదాపు 30 మందికి పైగా పూర్వ విద్యార్ధులు ఈ ఆత్మీయ వేడుకలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు గతంలో విద్యబోధించిన లెక్చరర్లను ఘనంగా సన్మానించి వారికి మరపురాని అనుభూతిని మిగిల్చారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్ధి రాజా శిఖామణి మాట్లాడుతూ గతేడాది కూడా 1975-78 బ్యాచ్ బీఏ విద్యార్ధులందరూ కలుకున్నామని చెప్పారు. ఈ సారి మొత్తం కళాశాల పూర్వ విద్యార్ధులందరూ కలిసే విధంగా భారీ ఎత్తున కార్యక్రమం నిర్వహించడానికి ఏర్పాట్లు చేసామన్నారు.కళాశాలలో చదివిన ప్రముఖ నటుడు చిరంజీవి,రచయిత మరుధూరి రాజా, సంగీత దర్శకుడు వందేమాతరం శ్రీనివాస్ వంటి ఎందరో పూర్వ విద్యార్ధులు ఉన్నారని వారందరిని ఒక్కచోట చేర్చి కళాశాల అభివృద్ధికి కృషి చేద్దామని అన్నారు. మరొక పూర్వ విద్యార్ధి జ్వాలాపతి మాట్లాడుతూ ఇది ఒక మరుపురాని రోజు అని, అందరం కలిసి కళాశాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.ఈ సందర్భంగా అప్పటి లెక్చరర్ ప్రస్తుత కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస రావు,అప్పటి లెక్చరర్లు అయ్యంగారు,చిరంజీవి, సుబ్రహ్మణ్యం, సాల్మన్,శాస్త్రి, శ్రీనివాసరావులు మాట్లాడుతూ, ఇది తమ జీవితంలో మరపురాని రోజు అని అన్నారు.తమను గుర్తుపెట్టుకుని తీసుకువచ్చి సత్కరించడం మర్చిపోలేమన్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్ధులు సూరి,నాగేశ్వరరావు, మోహన్ రావు, ప్రసాద్ పాల్గొన్నారు.

## వ్యాపార సంస్థను ప్రారంభించిన శాసనసభ్యులు కావ్య





**కావలి పెన్ పవర్ ఆగస్టు 9**

కావలి పట్టణంలోని ఒంగోలు బస్టాండ్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐశ్వర్య రైస్ వ్యాపార సంస్థను శుక్రవారం కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి ప్రారంభించారు. అనంతరం శాసనసభ్యులు కావ్య మాట్లాడుతూ, వ్యాపారం దినదినము అభివృద్ధి చెందాలని అలాగే పట్టణ ప్రజలకు సరసమైన ధరలకు అందించి ప్రజల మన్ననలు కూడా పొందాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ పట్టణ మున్సిపల్ చైర్మన్ పోతుగంటి అలేఖ్య, పోతుగంటి శ్రీకాంత్ ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు తట్టవర్తి రమేష్, కిరాణా మర్చంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రసాద్, మాజీ కౌన్సిలర్ తోట వెంకటేశ్వర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చింతలపూడి వివాహ వేడుకలో పాల్గొన్న బుర్రా



**వలేటివారిపాలెం పెన్ పవర్ ఆగస్టు 9**

పోలినేనిపాలెం ఎంపీటీసీ సభ్యులు చింతలపూడి రవీంద్ర కుమారుడు మనోజ్ కుమార్ వివాహం పోలినేని పాలెం గ్రామంలో శుక్రవారం జరిగింది. ఈ వివాహ వేడుకకు మాజీ ఎమ్మెల్యే కందుకూరు వైకాపా ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులు మనోజ్ కుమార్, శాంతి లను అక్షింతలు వేసి ఆశీర్వాధించారు . ఆయన వెంట మండల వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రై సైకిల్ పంపిణీ చేసిన అమ్మ ఫౌండేషన్ సేవాసంస్థ

**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 9**

ఓ నిరుపేద కుటుంబానికి చెందిన వికలాంగునికి ఇచ్చిన మాట ప్రకారం అమ్మఫౌండేషన్ శుక్రవారం ట్రై సైకిల్ పంపిణీ చేశారు. గిద్దలూరు మండలానికి చెందిన వెళ్ళుపల్లి గ్రామస్థులు అమ్మఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలను సోషల్ మీడియాలో చూసి వెళ్ళుపల్లి గ్రామంలో తమకు తెలిసిన ఓ నిరుపేద కుటుంభం లోని వికలాంగుడు రామిరెడ్డి పాండు రంగారెడ్డి అంగవైకల్యం తో అతను ఎదుర్కొంటున్న సమస్యల గురించి అమ్మఫౌండేషన్ వ్యవస్థాపకులు బోనేని వేంకటేశ్వర్లు కు గతంలో తెలిపారు. అలానే ఆ వికలాంగునికి అమ్మ ఫౌండేషన్ ద్వారా సహాయం చేయాలని గ్రామస్థులు కోరగా స్పందించిన అమ్మ ఫౌండేషన్ సేవాసంస్థ వ్యవస్థాపకులు బొనేని వేంకటేశ్వర్లు వారి టీం సభ్యులు సహకారంతో వికలాంగుడుకి ఉపయోగకర రీతిలో తగిన సహాయం చేస్తానని హామీ ఇచ్చారు.అయితే ఇచ్చిన మాట ప్రకారం శుక్రవారం అమ్మ ఫౌండేషన్ సేవాసంస్థ వ్యవస్థాపకులు బోనేని వెంకటేశ్వర్లు వారి టీం సభ్యులతో కలసి వికలాంగుడు అయిన రామిరెడ్డి పాండు రంగారెడ్డి స్వగృహానికి వెళ్లి సేవాసంస్థ టీం సబ్యుల సహకారంతో సుమారు పదివేలరూపాయలు విలువచేయుగల ట్రై సైకిల్ భహుకరించారు. ఈ సందర్భంగా అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బోనేని వేంకటేశ్వర్లు



మాట్లాడుతూ గిద్దలూరు నియోజకవర్గంలో ఎవరైనా నిరుపేద కుటుంబంలో వికలాంగులు ఉంటే అమ్మ ఫౌండేషన్ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ సేవాసంస్థ టీం సభ్యులు పందిళ్ల పుల్లయ్య, రవి, నరసింహులు, రాజయ్య,బద్రి గోపాల్ రెడ్డి ,కంకర వెంకటరెడ్డి, కంకర రామశంకర్ రెడ్డి, సాగనబోయిన తిరుపతయ్య,సుగాలి వేంకటేశ్వర్లు, పూల వేంకటేశ్వర్లు, కొర్రా నాగయ్య, షేక్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.


## శ్రీలక్ష్మీ దేవికి ప్రత్యేక పూజలు



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, ఆగస్టు 9**

పట్టణంలోని శ్రీషిరిడి సాయిబాబా దేవస్థానంలో మొదటి శ్రావణ శుక్రవారం సందర్భంగా ఆలయంలో శ్రీలక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదటిగా గణపతి పూజ, అమ్మవారికి పంచామృత అభిషేకము, కుంకుమ అర్చన జరిపారు. తదుపరి మంత్రపుష్పము, తీర్థ ప్రసాదములను పంపిణీ చేశారు. పూజలో పాల్గొన్న భక్తులకు ఆలయ కమిటీ పసుపు, కుంకుమ, గాజులు, ప్రసాదము, రవిక అందజేశారు. పూజా కార్యక్రమాలను మణికంఠ స్వామి, ప్రిన్స్ తివారి స్వామి, నారాయణస్వామి తదితరులు నిర్వహించారు. కార్యక్రమంలను ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు దేవకి సుబ్రహ్మణ్యం, పెన్నా వెంకటేశ్వర్లు, ముత్యాల ధర్మారావు, ఏసి చెంచులు, విసి రామశాస్త్రి తదితరులు పర్యవేక్షించారు.

## తహసీల్దారు శ్రీనివాసరావును సత్కరిస్తున్న సర్పంచ్, ప్రతినిధులు



**భట్టిప్రోలు,పెన్ పవర్ ఆగస్టు 9**

భట్టిప్రోలు మండల తహసిల్దారుగా బాధ్యతలు చేపట్టిన ఎం శ్రీనివాసరావును పలువురు ప్రజాప్రతినిధులు శుక్ర వారం ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా శాలువాలతో సత్కరించి పూల బొకేలు అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భట్టిప్రోలు మండల పరిధిలోని,రైతులు మరియు విద్యార్థుల సమస్యలు ఎదుర్కొన తోడ్పాటు నందించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో పెదపులివర్రు గ్రామ సర్పంచ్ నీలా రమేష్, గ్రామ వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## గుడ్లూరు సీఐగా జీ.మంగారావు భాద్యతలు స్వీకరణ




**గుడ్లూరు, పెన్ పవర్, ఆగస్టు 09**

గుడ్లూరు సర్కిల్ నూతన సీఐగా జీ.మంగారావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సంధర్భంగా నూతన సీఐ కు స్థానిక ఎస్సై లక్ష్మణరావు తదితర సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం సీఐ తన సిబ్బందితో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. స్టేషన్ పరిధిలో గల పూర్తి విషయాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్లో గల పూర్తి గదులను మరియు స్టేషన్ వెలుపలి ప్రాంతాన్ని పరిశీలన చేశారు. సీఐ మంగారావు మాట్లాడుతూ తన సర్కిల్ పరిధిలో శాంతి భద్రతలను పరిరక్షించేందుకు, ట్రాఫిక్ సమస్య నియంత్రణ విషయంలో రాజీ లేకుండా పనిచేస్తామన్నారు. ప్రజలకు మెరుగైన న్యాయపమైన సేవలను అందించేందుకు చర్యలు తీసుకుంటానని, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టిసారిస్తామన్నారు. పేకాట, ఇసుక, పీడీఎస్ అక్రమ రవాణాకు సంబంధించి ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించే ప్రసక్తే లేదని సీఐ అన్నారు. ప్రస్తుత సీఐ మంగారావు పల్నాడుజిల్లా పెదకూరపాడు సర్కిల్ నుండి గుడ్లూరుకు రాగా, గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన సిఐ సుబ్బారావు గుంటూరు రేంజ్ విఆర్ కు వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎస్సై లక్ష్మణ్ రావుతో పాటు హెడ్ కానిస్టేబుల్ లు, కానిస్టేబుల్ లు, హోంగార్డులు తదితరులు పాల్గొన్నారు.

## కావలి ఒకటో పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ఎండి. ఫిరోజ్

**కావలి పెన్ పవర్ ఆగస్టు 9**




కావలి ఒకటో పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్గా పనిచేయుచున్న రాజేష్ బదిలీ అవడం జరిగినది. ఆ స్థానంలో కలిగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్గా పనిచేయుచున్న ఎండి. ఫిరోజ్ కావలి ఒకటో పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్గా శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. తను గతంలో నెల్లూరు, ప్రకాశం జిల్లా పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించినారు. విధులు నిర్వహించే సమయంలో తను పోలీస్ శాఖకు ఎంతో కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చినట్లు సమాచారం. అంతేకాకుండా ఉన్నత అధికారులు మన్ననలు కూడా పొందడం విశేషం.

## ఘనంగా మహేష్ బాబు జన్మదిన వేడుకలు

**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల ఆగస్టు 9**

కర్లపాలెం మండలం పేరలి మల్లెల వారి పాలెం గ్రామంలో సూపర్ స్టార్ మహేష్ బాబు జన్మదిన వేడుకలను కాగిత రాకేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మల్లెల వెంకటేశ్వర్లు పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ తెలుగు చలనచిత్ర రంగంలోనే ఒకవైపు హీరోగా మరోవైపు సమాజసేవకుడిగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూనారన్నారు. అంతేకాకుండా ఎంతోమంది చిన్నారులకు గుండె ఆపరేషన్ చేయించి వారి జీవితాలలో వెలుగులు నింపారన్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాగిత కన్నయ్య, నాగరాజు, స్టాలిన్, ప్రమోద్, జపాన్య, వినీత్, పృధ్వీరాజ్, పవన్, ప్రేమ్ కుమార్,అఖిల్ మహేష్ బాబు యూత్ పాల్గొన్నారు.



# మేలు జాతి పశు పోషణలో పాడి రైతులకు లబ్ధి





**భట్టిప్రోలు,పెన్ పవర్ ఆగస్టు 9**

మేలు జాతి పసుపు పోషణలో రైతులు ఆర్థికంగా మెరుగుపడతారని హెరిటేజ్ డైరీ ప్రాంతీయ ( విజయవాడ) అధికారి పి నాగ అప్పారావు అన్నారు. కూరేటి వారి పాలెం లో భట్టిప్రోలు హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం హెచ్పిసి 2001 టెండర్ నందు పాడే రైతు అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన నాగ అప్పారావు మాట్లాడుతూ పాడి పశువుల పెంపకంలో పాత సాంప్రదాయ పద్ధతుల వలన,పశు పోషణ వలన నష్టాలు చవి చూడవలసి వస్తున్నాయన్నారు.నూతన సాంకేతిక విధానం పెంపొందించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.పాడి గేదెల పెంపకం కంటే ఆవుల పోషణలో అధిక ఆదాయం పొందవచ్చు అన్నారు. ప్రతి రైతు ఆవులు మన ప్రాంత వారణానికి సరిపడవని అపోహలో ఉన్నారని, ఇజ్రాయిల్ వంటి దేశాల్లో అధిక ఉష్ణోగ్రత వాతావరణం లో కూడా ఆవుల పెంపకం సత్ఫలితాలను ఇస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.పాడి రైతులు సత్వర వైద్య సహాయం కొరకు ఎట్ ప్లస్ యాప్ ఉపయోగం గురించి క్షుణ్ణంగా తెలియపరిచారు. మొబైల్ నెంబర్ 78159 12266 సంప్రదించగలరని ఆయన తెలిపారు. వసుదానా గురించి వివరిస్తూ హెరిటేజ్ మిల్క్ దానాను వాడుట వలన అధికంగా 6 లీటర్ పాలు వరకు ప్రతిపక్షం నుండి పొందవచ్చు అని తెలిపారు. పొదుగు వ్యాధి సత్వర నివారణకు అలోవెరా జల్ తో నివారించవచ్చునని నాగ అప్పారావు తెలిపారు.హెచ్పిసి పాల సేకరణ కేంద్రం వలన పాడి రైతులకు పాల బిల్లులు వారి ఖాతాలలో ప్రతి పది రోజులకు ఒక మారు జమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో హెరిటేజ్ భట్టిప్రోలు యూనిట్ ఇంచార్జ్ షేక్ ఖాదర్ వలీ, సూపర్వైజర్ జొన్న నాగేశ్వరరావు, స్థానిక రైతులు పాల కేంద్రం ప్రతినిధులు డి పుల్లయ్య, పి బాబురావు పాడి రైతులు పాల్గొన్నారు.

# మన్నేటి వెంకటరెడ్డికి అభినందన వెల్లువ

## మండల విద్యాశాఖ అధికారి





**ఉదయగిరి, పెన్ పవర్ ఆగస్టు 9**

ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి 2తోట శ్రీనివాసులు ప్రాథమిక ఉన్నత పాఠశాల వెంకట్రావుపల్లి పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యసన నైపుణ్య పఠన సామర్థ్యాలను పరిశీలిస్తూ విద్యార్థుల సామర్థ్యాలు వారి తరగతి స్థాయి కంటే మిన్నగా ఉన్నవని ప్రధానోపాధ్యాయులు ఎం బలరామయ్యని అభినందించి తదుపరి డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనంలో శుభ్ దిన్ భోజన్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి తన పెళ్లిరోజు సందర్భంగా విద్యార్థులకు చికెన్ బిర్యానీ, స్వీట్స్, అరటి పండ్లు, ఐస్ క్రీమ్స్ అందించినందుకు ఆయనను అభినందించారు. పాఠశాల ఆవరణలో మండల విద్యాశాఖ అధికారి మన్నేటి వెంకటరెడ్డి తో కలిసి మొక్కలు నాటారు. ఆగస్టు 15వ తేదీన జరుగు స్వాతంత్ర వేడుకల సందర్భంగా విద్యార్థులకు నిర్వహించు క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు తన సొంత నిధులతో బహుమతులు అందజేస్తానని మన్నేటివెంకటరెడ్డి తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్ఎంసి సభ్యులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు బానిసకాకుండా ఆరోగ్యకర సమాజాన్ని నిర్మిద్దామన్న డిఎస్పీ విష్ణురఘువీర్




**పలమనేరు ఆగస్టు 09, (పెన్ పవర్)**

మత్తు పదార్థాలకు బానిసకాకుండా ఆరోగ్యకర సమాజాన్ని నిర్మిద్దామని పలమనేరు డిఎస్పీ.విష్ణురఘువీర్ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని మదర్ థెరిసా కళాశాలలోని విద్యార్థుల నుద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ నిజాలను మాత్రమే మాట్లాడాలని, ముఖ్యంగా మత్తుపదార్థాలు అనగా మాదకద్రవ్యాలు ,పొగాకు వాడకాలకు దూరంగా ఉండాలని,వాటికి బానిసైతే జీవితం నరక పాలవుతుందని అన్నారు.కావున మంచి స్నేహితులతో ,మంచి అలవాట్లతో ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించాలన్నారు.తద్వారా దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందని హితవుపలికారు. అంతకుముందు డ్రగ్స్ మరియు పొగాకు వాడకంపై పోస్టర్స్ తయారీ పోటీలను నిర్వహించి,అందులో విజేతలైన నలుగురు విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీతో బాటు గంగవరం సి.ఐ.చిన్న గోవిందు,కళాశాల కరెస్పాన్డెంట్ రవీంద్ర బాబు,ప్రిన్సిపాల్ మధుసూదన్ రావు,డైరెక్టర్ రాజేంద్రరెడ్డి మరియు అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## దర్శి సిఐగా బాధ్యతలు చేపట్టిన వై.రామారావు

**దర్శి, పెన్ పవర్ ఆగస్టు 9**

సాధారణ బదిలీలలో భాగంగా దర్శి సర్కిల్ సిఐగా వై రామారావు బదిలీ అయినారు. ఈ సందర్భంగా సర్కిల్ లో రిపోర్ట్ చేసుకున్న తదుపరి శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏఆర్ దామోదర్ ఐపీఎస్ ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ దామోదర్ సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలు, మహిళలు/పిల్లలు భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు, నిర్వహించాల్సిన విధులు, బాధ్యతల పట్ల సిఐ రామారావుకి దిశా నిర్దేశం చేశారు.



# అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం







**మద్దిపాడు మండలం పెన్ పవర్ ఆగస్టు 9**

మద్దిపాడు మండల పరిధిలోని భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి "డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్" గారి విగ్రహం మీద నిన్న రాత్రి విజయవాడలో జరిగిన దాడిని ఖండిస్తూ ఈ రోజు మద్దిపాడు మండల పరిధిలో ఉన్న అంబేద్కర్ విగ్రహనికి పాలభిషేకం చేసి పూలమాల వేసి అంబేద్కర్ విగ్రహం మీద దాడి మరియు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేరు ను తొలగించిన వారినీ కఠినంగా శిక్షించాలి అని కోరుతూ మండల పరిధిలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు.మండల ఎంపీపీ, ఎంపీటీసీలు సర్పంచులు పార్టీ కార్యకర్తలు అభిమానులతో నిరసన ర్యాలీ నిర్వహించము తదుపరి, మద్దిపాడు మండల తహసీల్దార్ సుజన్ కుమార్ ను కలిసి అంబేద్కర్ విగ్రహం పై దాడిచేసిన సంఘ విద్రోహ శక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆర్జీ అందించాము ఈకార్యక్రమంలో మద్దిపాడు మండల పరిధిలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులతో కలిసి పాల్గొన్నారు.

# విజయవాడలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహముపై విధ్వంసానికి పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలి

## రాష్ట్ర ప్రభుత్వం ఘటనపై సిఐడి విచారణకు ఆదేశించాలి

## జై భీమ్ రావ్ భారత్ పార్టీ డిమాండ్




**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల ఆగస్టు 9**

రాష్ట్ర రాజధాని ప్రాంతమైన విజయవాడ నడిబొడ్డు నందు ఏర్పాటు చేసినటువంటి 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం మరియు మ్యూజియం ప్రాంతంలోనికి ప్రవేశించి విగ్రహ నిర్మాణంలో భాగమైన దిమ్మ పై నిర్మించినటువంటి శిలాఫలకాలను పేర్లను తొలగించే ప్రయత్నం చేస్తూ విధ్వంసకరానికి పాల్పడినటువంటి దోషులను గుర్తించి వారిని కఠినంగా శిక్షించాలని ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం దోషులను గుర్తించడానికి సత్వరమే సిఐడి విచారణకు ఆదేశించాలని జై భీమ్ రావ్ భారత్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి న్యాయవాది దోవా రమేష్ రాంజీ డిమాండ్ చేశారు. శుక్రవారం బాపట్ల జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు పర్రే కోటయ్య, అద్దంకి నియోజకవర్గ అధ్యక్షులు పులిపాటి హేబేలు, పార్టీ నాయకులు కొచ్చర్ల వినయ్ రాజు లతో కలిసి ఏర్పాటు చేసినటువంటి సమావేశంలో రమేష్ రాంజీ మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించిన తర్వాత అట్టి విగ్రహాన్ని ఏ రాజకీయ పార్టీకి ఏ వ్యక్తికి ప్రభుత్వానికి అంటగట్టలేమని ఈ దేశంలో ఏ వర్గానికి ప్రాంతానికి మతానికి ఘర్షణ వచ్చినప్పటికీ యావత్ భారతదేశం రాజ్యాంగం వైపు బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన వైపు చూస్తున్నదని అట్టి మహనీయుని విగ్రహముపై దాడి దాడి చేయడం అంటే రాజ్యాంగం పైన రాజ్యాంగ వ్యవస్థల పైన దాడి చేయడం కిందకే వస్తుందని కావున విద్రోహ శక్తులపై దేశ ద్రోహం కింద కేసులు నమోదు చేయాలన్నారు. ఘటనను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర మంత్రులు శాసనసభ్యులు ఖండిస్తూ ప్రకటన చేయాలని, లేకుంటే జై భీమ్ రావ్ భారత్ పార్టీ అధినేత జడ శ్రావణ్ కుమార్ సారథ్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## నాగార్జున కుటుంబానికి 50, వేలు ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే శివప్రసాద్ రెడ్డి





**దర్శి ,పెన్ పవర్ ఆగస్టు 9**

దర్శి మండలం పోతవరం గ్రామములో ఆత్మహత్య చేసుకున్న రైతు నాగార్జున కుటుంబాన్ని పరామర్శించి 50 వేల రూపాయల ఆర్థిక సహాయం చేసిన దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి .ఈ కార్యక్రమం లో కుమ్మేత అంజిరెడ్డి ,కోరేసుబ్బారావు,తిరుమల కొండ, వైసీపీ నాయకులు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## మొక్కల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జూనియర్ సివిల్ జడ్జ ప్రియదర్శిని



**దర్శి, పెన్ పవర్ ఆగస్టు 9**

దర్శి /అద్దంకి జూనియర్ సివిల్ జడ్జి ప్రియదర్శిని , న్యాయ వాదులు, స్టాఫ్ కుమొక్కలను పంపిణీ చేశారు.జడ్జి ప్రియ దర్శిని,మాట్లాడుతూ.ప్రతి ఒక్కరు మొక్కలను,పెంచడం అలవాటుగా చేసుకోవాలి .ప్రకృతి రక్షించడం మన మందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమమలో, సూపర్డెంట్ నారాయణ, కృష్ణా రెడ్డి, పరిటాల సురేష్, ఆదినారాయణ, శ్రీనివాసరెడ్డి, సాయి, సుబ్బారెడ్డి,శ్రీను మొదలగు వారు పాల్గొన్నారు.

# మహేష్ బాబు 49వ జన్మదిన వేడుకలు







**పెన్ పవర్ పామూరు ఆగస్టు 09**

పట్టణంలోని స్థానిక కేబి థియేటర్ నందు శుక్రవారం ప్రిన్స్ మహేష్ బాబు 49వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. అభిమానులు ప్రిన్స్ మహేష్ బాబు కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సయ్యద్ చాంద్ భాషా మాట్లాడుతూ మహేష్ బాబు తన సినీ ప్రస్థానాన్ని తన సోదరుడు రమేష్ బాబు నటించిన నీడ చిత్రంలో ఒక చిన్న పాత్రతో మొదలు పెట్టాడు. 1983లో ప్రముఖ దర్శకుడు కోడి రామకృష్ణ మనవి మేరకు పోరాటం సినిమాలో తన తండ్రి కృష్ణకు తమ్ముడిగా నటించాడు. ప్రముఖ దర్శక-నిర్మాత దూండీ ఆ చిత్రంలో మహేశ్ నటన చూసి అతను కృష్ణ గారి అబ్బాయి అని తెలుసుకుని ఆశ్చర్యపోయి ఆ అబ్బాయికి మంచి భవిష్యత్తు ఉంది అని కితాబు ఇచ్చాడు. అయన ఊహించిన విధంగానే బాల నటుడిగా తెలుగు ప్రేక్షకుల మెప్పు పొందినాడు. 1987లో తొలిసారిగా తన తండ్రి దర్శకత్వం వహించిన శంఖారావం చిత్రంలో నటించాడు. 1988 లో విడుదలైన, కోదండరామిరెడ్డి దర్శకత్వం వహించిన బజార్ రౌడీ చిత్రంలో అన్నయ్య రమేష్ తో కలిసి నటించాడు. 1988లో మరల తన తండ్రి, అన్నయ్యలతో కలిసి ముగ్గురు కొడుకులు సినిమాలో నటించాడు. 1989 లో మరోసారి తన తొలి చిత్ర దర్శకుడు కోడిరామకృష్ణ తీసిన గూడచారి 117 చిత్రంలో నటించాడు. 1989 లో విడుదలైన కొడుకు దిద్దిన కాపురం చిత్రంలో మహేష్ తొలిసారి ద్విపాత్రభినయం చేసాడు. 1990లో విడుదలైన బాలచంద్రుడు, అన్న - తమ్ముడు సినిమాతో బాలనటుడిగా తన తొలిఇన్నింగ్స్ ని ముగించాడు వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పోలినేని శ్రీనివాసులు, సయ్యద్ చాంద్ భాషా, యాట రాఘవులు, నల్లబోతుల కన్నా, తదితరులు పాల్గొన్నారు.

## పలు వివాహా వేడుకలో పాల్గొన్న డా.గొట్టిపాటి లక్ష్మి - డా.లలిత్ సాగర్ దంపతులు





**దర్శి, పెన్ పవర్ ఆగస్టు 9**



దర్శి మండలం, కట్టసింగన పాలెం గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు నాదెండ్ల అంజయ్య - శ్రీమతి వెంకట రమణమ్మ కుమారుడు అనిల్ కుమార్ వెడ్స్ సుస్మిత వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. రాజంపల్లి గ్రామం లో గుర్రం వారి వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధువరులు గుర్రం లక్ష్మీనారాయణ వెడ్స్ సుభాషిణి లను ఆశీర్వదించారు, అనంతరం బట్టువారిపల్లి గ్రామం లో బట్టు వారి వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధువరులు శంకర్ వెడ్స్ శ్రీలక్ష్మీ లను ఆశీర్వదించిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ లలిత సాగర్ దంపతులు వారితో పాటు మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య మరియు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

## పరామర్శించిన ముత్తు ముల

**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 9**

గిద్దలూరు పట్టణంలోని ప్రైమ్ న్యూస్ రిపోర్టర్ ఖలీల్ తండ్రి ఆరోగ్యం బాగాలేక చికిత్స తీసుకోని ఇంటికి వచ్చిన విషయం తెలుసుకొన్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి సోదరుడు కృష్ణ కిషోర్ రెడ్డి కలీల్ నివాసానికి వెళ్లి ఆయన తండ్రి ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు వలి ,హమధి, జాని భాష హుస్సేన్ వలి ఉన్నారు.



## ప్రతి రైతు తప్పనిసరిగా ఈక్రాప్ నమోదు చేయించాలి

### -అసిస్టెంట్ డైరెక్టర్ హక్తర్ హుస్సేన్







**భట్టిప్రోలు,పెన్ పవర్ ఆగస్టు 9:**

ప్రతి రైతు ప్రభుత్వం సూచించిన విధంగా సాగు చేసిన పంట వివరాలను(ఈ -క్రాప్ బుకింగ్)తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని బాపట్ల జిల్లా వనరుల శాఖ,వ్యవసాయ శాఖ రైతు శిక్షణా కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ సయ్యద్ హక్తర్ హుస్సేన్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రమైన భట్టిప్రోలు లో మండల వ్యవసాయ శాఖ అధికారి జి మీరయ్య అధ్యక్షతన వరి పొలాల క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సయ్యద్ హక్తర్ హుస్సేన్ మాట్లాడుతూ వెదపెట్టిన మరియు నాట్లు వేసిన ఓరి పొలాలలో ఎరువుల యాజమాన్య పద్ధతులను ఆయన రైతులకు వివరించారు. ఊరిలో వచ్చే ధాతు లోపాలైన జింకు మరియు ఇనుప ధాతు లోపాలను ఏ విధంగా నివారించాలో ఆయన వివరించారు.అధ్యక్షత వహించిన ఏవో మీరయ్య మాట్లాడుతూ వెదపెట్టిన వరిలో నీటియాజమాన్య పద్ధతుల గురించి వివరించారు.వివిధ శత్రు పురుగులు, తెగుళ్ల నివారించటం, వారిపై సస్యరక్షణ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ వి.స్వప్న,వి ఏ ఏ లు అబ్బూరి మైత్రేయ,రత్నరాజు పలువురు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# సెంట్రల్ జోన్ అథ్లెటిక్స్ పోటీలకు పెద్ద దోర్నాల బాలికలు ఎంపిక




**పెద్ద దోర్నాల పెన్ పవర్ ఆగస్టు 9**

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 5గురు బాలికలు పి. శివ లక్ష్మి, ఎస్.ధావన్య, ఎం. స్వాతి , కె.కౌశల్య, డి. స్వాతి లు అథ్లెటిక్స్ పోటీల్లో మంచి ప్రతిభను కనబరిచి, ప్రథమ ,ద్వితీయ స్థానాల్లో నిలిచి .. సెంట్రల్ జోన్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ పోటీలకు ఎంపిక ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.వి. నారాయణరెడ్డి మరియు వ్యాయామ ఉపాధ్యాయులు పి.రామా నాయక్ మరియు హెచ్.రామానాయక్ తెలిపారు.




**రీజినల్ స్థాయి :** ఈ ఎంపిక కార్యక్రమం ఆర్.డి.టి సంస్థ వారి ఆధ్వర్యంలో ఈ నెల (ఆగస్టు) 7.వ.తేదీన స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల దోర్నాల క్రీడామైదానంలో నిర్వహించిన అథ్లెటిక్స్ ఈవెంట్స్ అండర్-16 బాలికల క్యాటగిరి 100 మీ. పరుగు పందెంలో ఎం.స్వాతి, కె.కౌశల్య - ప్రథమ , ద్వితీయ స్థానం గోల్డ్, సిల్వర్ మెడల్స్ , 200మీ. పరుగు పందెంలో పి. శివ లక్ష్మి - ప్రథమ స్థానం స్వర్ణ పతకం ,లాంగ్ జంప్ లో డి. స్వాతి - ద్వితీయ స్థానం (రజిత పతకం), అండర్ - 14 బాలికల క్యాటగిరి షాట్ పుట్ లో ఎస్. ధావన్య ద్వితీయ స్థానం (రజిత పతకం) కైవసం చేసుకుని ఆర్డిటి వారి పర్యవేక్షణలో సెంట్రల్ జోన్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.

**సెంట్రల్ జోన్ వేదిక :** అంతర్ జిల్లాల అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలు అనంతపురం జిల్లా కేంద్రంలో ఈ నెల (ఆగస్టు) చివరి వారంలో జరగబోయే పోటీల్లో ప్రాతినిధ్య వహించనున్నారు.

అభినందన వెల్లువ -దోర్నల రీజనల్ స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభను కనపరిచి సెంట్రల్ జోన్ స్థాయి పోటీలకు ఎంపికైన బాలికలకు మరియు శిక్షణ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ పి.రామా నాయక్ ను, హెచ్.రామా నాయక్ లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు యస్.వి.నారాయణ రెడ్డి , స్టాఫ్ సెక్రటరీ నాగ మూర్తి , సీనియర్ ఉపాధ్యాయులు విజయ మాణిక్యం , అనసూయ దేవి , కిరణ్ కుమార్, పోలయ్య , మీటే నాయక్, చంద్రమౌళి , ఆవులయ్య మరియు యోగా మాస్టర్స్ మహేష్ రెడ్డి, ప్రేమ్చంద్ , గోపి రెడ్డి, ఉపాధ్యాయ బృందం , ఉపాధ్యాయేతర సిబ్బంది మరియు గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

## ప్రాథమిక పాఠశాల విద్యాకమిటీ చైర్మన్‌గా చాందినీ ఏకగ్రీవం



**పలమనేరు ఆగస్టు 09,(పెన్ పవర్):**

గంగవరం మండలం గుండుగల్లు పంచాయితీ, బొమ్మనపల్లి గ్రామం ప్రాథమిక పాఠశాల విద్యాకమిటీ చైర్మన్‌గా చాందినీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అలాగే కమిటీ వైస్ చైర్మన్‌గా సర్వేశ్వరాచారిని కూడా ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగిందని గ్రామస్తులు తెలిపారు.ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. గ్రామంలోని పాఠశాల, విద్యార్థుల అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

*- శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి*





**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, ఆగస్టు 9**

కనిగిరి మోడల్ స్కూల్ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కనిగిరి శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మోడల్ స్కూల్ ను పరిశీలించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి సంబంధించి పంచాయతీరాజ్ శాఖ అధికారులతో పర్యవేక్షించి ప్రహరీ గోడ నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో హాస్టల్, పాఠశాలలో నెలకొని ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అల్లినగరంలో గోమాతకు శ్రీమంతం, పూజలు

**సాంప్రదాయబద్ధంగా సారె చీరలతో నిర్వహించిన శ్రీమంతం**

**పూజా కార్యక్రమంలో పాల్గొన్న మహిళామణులు**

**గోమాత యజమాని కే. లక్ష్మయ్య దంపతులను**

**అభినందించిన గ్రామస్తులు**



**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 9**

స్త్రీలకు నిర్వహించే శ్రీమంతం వేడుకలను అల్లినగరంలోని కే . లక్ష్మయ్య దంపతులు తాము అపురూపంగా పెంచుకుంటున్న గోమాతకు నిర్వహించి గోమాత పట్ల ఉన్న ప్రేమానురాగాలను చాటిచెప్పారు. కొమరోలు మండలం అల్లినగరం గ్రామానికి చెందిన లక్ష్మయ్య దంపతులు ఆవును పెంచుకుంటున్నారు. కాగా సదరు ఆవు గర్భం దాల్చడంతో దానికి సారె చీరలు పెట్టి శుక్రవారం సాంప్రదాయబద్ధంగా శ్రీమంతం నిర్వహించారు. ఆ సందర్భంగా లక్ష్మయ్య ఇంటిలో ఏర్పాటుచేసిన పూజా కార్యక్రమానికి అధిక సంఖ్యలో మహిళలు హాజరై గోమాతకు పూజలు చేసి పాటలు పాడి ఆశీర్వదించారు .ఇంటి ఆడపడుచు వలే గోవును ఆదరిస్తూ దానికి శ్రీమంత నిర్వహించడం అభినందనీయమని అంటూ లక్ష్మయ్య దంపతులను మహిళలు అభినందించారు. మూగ జీవి అయినప్పటికీ గోమాత ఎంతో ఓర్పుగా శ్రీమంతాన్ని చేయించుకున్నది .దీనితో గ్రామస్తులు లక్ష్మయ్య దంపతులను అభినందించారు.

## ఘనంగా శ్రావణ శుక్రవారం మహాలక్ష్మీ పూజ..






**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, ఒంగోలు ఆగస్టు 9**

గాయత్రీ సేవా సమితి,సనాతన ధర్మ భారతి, బ్రాహ్మణ విరాట్ పరివార్, ఓపెన్ బ్రెయిన్స్ సంయుక్త ఆధ్వర్యంలో గద్దలగుంటలోని మహంకాళి వారి నివాసంలో శ్రావణ శుక్రవారం మహాలక్ష్మి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా బ్రాహ్మణ మహిళలు 50 మందికి జాకెట్స్, పసుపు, కుంకుమ, గాజులు, అమ్మవారి ప్రసాదం అందజేశారు. సంస్థల జిల్లా ప్రతినిధులు డాక్టర్ లంకా ప్రసన్న కుమార్, కోట భార్గవ్ మాట్లాడుతూ ధార్మిక, సేవా కార్యక్రమాల ద్వారా బ్రాహ్మణుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పథకాలు బ్రాహ్మణులు అందుకునేలా చొరవ తీసుకుంటున్నామని,బ్రాహ్మణ సంక్షేమమే తమ ధ్యేయం అన్నారు.

## పాఠశాలల యాజమాన్య
# కమిటీ ఎన్నికలలో మహిళలదే హవా

*చైర్మన్, వైస్ చైర్మన్ పదవులకు సగానికి పైగా మహిళలే ఎన్నిక*

*అల్లినగరంలోని మండల ప్రాథమిక పాఠశాల వైస్ చైర్మన్ గా గోల్కొండ నూర్జహాన్ బేగం ఎన్నిక*

*మండలంలో17 మంది మహిళలు చైర్మన్లు గాను, 35మంది మహిళలు వైస్ చైర్మన్ గా ఎన్నిక*

*ఎన్నికలలో స్పష్టంగా కనిపించిన మహిళల చైతన్యం -పలువురి అభినందనలు*

**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 9**

పాఠశాలల యాజమాన్య కమిటీ ఎన్నికలలో మహిళలకు రిజర్వేషన్లు లేకపోయినప్పటికీ కొమరోలు మండలంలోని అనేక పాఠశాలలకు చైర్మన్ ,వైస్ చైర్మన్ పదవులకు అధిక సంఖ్యలో మహిళలు ఎన్నికయ్యారు. మండలంలోని పాఠశాలలకు గురువారం పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు జరిగాయి. అందులో భాగంగా అల్లినగరంలోని మండల ప్రాథమిక పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ గా కొమ్మనబోయిన బాల గురువయ్య ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, వైస్ చైర్మన్ గా గోల్కొండ నూర్జహాన్ బేగం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆ గ్రామంలోని మునగనూరు వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ హై స్కూల్ యాజమాన్యం కమిటీ వైస్ చైర్మన్ గా షేక్ సల్మా భాను ఎన్నిక కాగా మండల ప్రాథమిక పాఠశాల వైస్ చైర్మన్ గా గోల్కొండ నూర్జహాన్ బేగం ఎన్నికలు కావడంతో రెండు పాఠశాలలకు వైస్ చైర్మన్లు మహిళలే ఎన్నికైనట్లయింది. ఇక మండలంలో 62 పాఠశాలలు ఉండగా వాటిల్లో వివిధ కారణాల వలన 11 పాఠశాలలకు ఎన్నికలు జరగలేదు .మిగిలిన 51 పాఠశాలలకు ఎన్నికలు నిర్వహించారు .వాటిల్లో చైర్మన్లుగా 34 మంది పురుషులు ,15 మంది మహిళలు ఎన్నికయ్యారు. అలాగే వైస్ చైర్మన్ గా 16 మంది పురుషులు, 35 మంది మహిళలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అల్లినగరం స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో 15 పాఠశాలలు ఉండగా మూడు పాఠశాలలకు ఎన్నికలు నిలిచిపోయాయి. ఇక మిగిలిన 12 పాఠశాలలకు ఎన్నికలు



నిర్వహించగా ,వాటిల్లో చైర్మన్ లుగా తొమ్మిది మంది పురుషులు, ముగ్గురు మహిళలు ఎన్నికయ్యారు. వైస్ చైర్మన్లుగా ఇద్దరు పురుషులు ,10 మంది మహిళలు ఎన్నికయ్యారు. కొమరోలు స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో 15 పాఠశాలలు ఉండగా మూడు పాఠశాలలకు ఎన్నికలు జరగలేదు. మిగిలిన 12 పాఠశాలలలో ఎన్నికలు జరగగా, చైర్మన్లుగా పురుషులు 8 మంది ,మహిళలు నలుగురు ఎన్నికయ్యారు. వైస్ చైర్మన్ లుగా పురుషులు ఇద్దరు, మహిళలు 10 మంది ఎన్నికయ్యారు. ఎడమ కళ్ళు స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో 14 పాఠశాలలు ఉండగా ఒక పాఠశాలకు ఎన్నిక జరగలేదు. మిగిలిన 13 పాఠశాలల్లో ఎన్నికల నిర్వహించారు వాటిల్లో చైర్మన్లుగా 6 మంది పురుషులు ఏడు మంది మహిళలు ఎన్నికయ్యారు .వైస్ చైర్మన్లుగా 7 మంది పురుషులు, 6 మంది మహిళలు ఎంపికయ్యారు. తాటిచర్ల మోటు స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో 15 పాఠశాలలు ఉండగా, 14 పాఠశాలలకు ఎన్నికలు జరిగాయి .వాటిల్లో చైర్మన్లుగా పురుషులు 11 మంది, మహిళలు ముగ్గురు ఎన్నిక కాగా ,వైస్ చైర్మన్ పదవులకు 5 మంది పురుషులు, 9 మంది మహిళలు ఎన్నికయ్యారని కొమరోలు ఎంఈఓ 2 బొర్రా వెంకటరత్నం ,సి ఆర్ పి లు ఆదినారాయణ ,పుల్లయ్య రామాంజి ఆంజనేయులు తెలిపారు. మండలంలోని పాఠశాలలకు చైర్మన్లుగా వైస్ చైర్మన్ గా అధిక సంఖ్యలో మహిళలు ఎందుకు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తూ ఎన్నికైన మహిళలను అభినందిస్తున్నారు.

# దేవాలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు





**భట్టిప్రోలు,పెన్ పవర్ ఆగస్టు 9**

శ్రావణమాసం సందర్భంగా భట్టిప్రోలు గ్రామంలో వేంచేసి యున్న శ్రీ వేణుగోపాలస్వామి వారి సన్నిధిలో కొలువై ఉన్న శ్రీ రాజ్యలక్ష్మి అమ్మవారి చెంత శ్రీ రాజ్యలక్ష్మి భజన మండలి వారి ఆధ్వర్యంలో 40 మంది మహిళలచే సామూహికంగా వరలక్ష్మీ వ్రతములు శుక్రవారం జరిగాయి. ఈ సందర్భంగా బూర్లే అరుణకుమారి మాట్లాడుతూ వరములు ఇచ్చే తల్లి వరలక్ష్మి అందుకనే అమ్మ అష్టలక్ష్మిలుగా మనం ఆరాధిస్తాం ఎవరెవరికి ఏయే వరాలు కావాలో ఇచ్చే తల్లి కాబట్టి ఆ మహాలక్ష్మిని వరలక్ష్మి అంటారన్నారు.ఈ వరలక్ష్మీ వ్రతంలో విశేషమైన కథ చారుమతి కథ.ఈ కథలో లో ఇల్లాలు ఏ విధంగా ఇంటిని తీర్చిదిద్దుందో ఆ ఇంట్లో లక్ష్మీదేవి తాండవిస్తుందన్నారు. సమస్త దేవతలు అందరూ ఆరాధించే తల్లి వరలక్ష్మి అటువంటి ఆ తల్లి వ్రతాన్ని శ్రీ రాజ్యలక్ష్మి భజన మండలి వారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు అగ్నిహోత్రం నరసింహ శ్రీనివాస్ పూజ చేయగా, వరలక్ష్మి వ్రత పూజను బ్రహ్మశ్రీ మురికి పూడి దుర్గా ప్రసాద్ శర్మ జరిపించారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ రాజ్యలక్ష్మి భజన మండలి ఆధ్వర్యంలో మానేపల్లి ఉమామహేశ్వరి, కొల్లూరు అనూష, మానేపల్లి శైలజ కుమారి, కోట యశోదాదేవి నిర్వహించారు. చన్నగిరి శారదా దేవి, దర్సి శశికళ,జల్లూరి వాణి,కాళపల్లి రాజ్యలక్ష్మి పాల్గొన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మచారి బూర్లె అరుణకుమారి పర్యవేక్షించారు.

## పేదలకు అండగా టీడీపీ నాయకులు నిజాం సేవలు




**పెన్ పవర్ స్టాప్ రిపోర్టర్ బాపట్ల ఆగస్టు 9**

కుల మతాలకు అతీతంగా నిజాం సేవలు గత పాలనలో టీడీపీ తరఫున పేద ముస్లిం లకు పెళ్లి నిమిత్తం ఆర్థిక సాయం నేడు టీడీపీ ప్రభుత్వం లో అందరి పేదలకు అపద్భాందవుడిలా సేవా కార్యక్రమాలు ఛందోలు గ్రామంలో ఈద్గా సమీపంలో పేదలు నివసిస్తూ ఉంటారు. గత టీడీపీ పాలనలో నే వీరికి ఇక్కడ గూడు ఏర్పాటు జరిగింది. ఈ క్రమంలో అక్కడ నివసిస్తున్న ఒకరికి పెళ్లి కుదరటం తో నిరు పేదలు అయిన వారికి పెళ్లి ఖర్చుల నిమిత్తం కొంత ఆర్థిక సాయం మరియు మూడు కట్టల బియ్యం అందించారు. ఈ పరిణామం తో ఆ కాలనీ లోని వారందు వీరి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు నిజాం మాట్లాడుతూ ప్రజల మధ్యలో రాజకీయాలు అనవసరం అన్నారు. ఎక్కడ ఎవరు ఇబ్బందుల్లో ఉన్న నాకు తోచిన సాయం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మీరా.

# గిరిజనుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన ఘనత తెలుగుదేశం పార్టీ దే

## చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య

**చీరాల, ఆగస్టు 09, పెన్ పవర్**

గిరిజనుల సంక్షేమం కోసం,అనే క సంక్షేమ పథకా లను ప్రవేశ పెట్టిన ఘనత, తెలుగుదేశం పార్టీ దేనని, చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొం డయ్య అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా, బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సంఘీభావం కార్యక్రమంలో, ముఖ్య అతిధి గా, చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడు తూ, గిరిజనుల సంక్షేమం కోసం, గతంలో గిరి గోరుముద్ద లు, పోషకాహార బుట్టలు, ఫీడ ర్ అంబులెన్సులు, డయాలసి స్ కేంద్రాలు, 50 ఏళ్లకే పింఛన్లు వంటి ఎన్నో పథకాలను తెలు గుదేశం పార్టీ అమలు చేసింద న్నారు. గిరిజన ప్రగతి కోసం, పోడు భూములపై హక్కులు కల్పించిందని,;గిరిజన విశ్వవి ద్యాలయం కోసం కృషి చేసింద న్నారు.;యువకుల ఉపాధి కోసం ఇన్నోవా కార్లు,;గిరి నెట్ సేవాకేంద్రాలు;ఏర్పాటు, ఏజె న్సీలోని; ఉద్యోగాలు స్థానికుల కే; చెందేలా, జిఓ నెంబర్ 3ని తెచ్చింది తెలుగుదేశం పార్టీ యే నని గుర్తు చేశారు. కార్యక్రమం లో బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వి. మురళీకృష్ణ, అధికారులు, ప్ర జా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

## దింతెనపాడు గ్రామం ఎంపీపీ స్కూల్ చైర్మన్‌గా కొచ్చర్ల చందు



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి ఆగస్టు 09:**
యడ్లపాడు మండల పరిధిలోని దింతెనపాడు గ్రామ స్థానిక ఎంపీపీ స్కూల్లో గురువారం స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ గా కొచ్చర్ల చందు వైస్ చైర్మన్ గా తుమ్మలగుంట శ్రావణ సంధ్య మరియు సభ్యులని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు టి. రాజా, ఉపాధ్యాయులు టి.ప్రకాష్ మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గుడ్లూరులో సర్పంచ్ శంకర్ ఆధ్వర్యంలో ముమ్మరంగా జంగిల్ క్లియరెన్స్ పనులు





**గుడ్లూరు, పెన్ పవర్, ఆగస్టు 09**
మండల కేంద్రమైన గుడ్లూరులో కందుకూరు రోడ్డు మరియు ఎస్.డబ్ల్యూ.పీ.సీ చిన్న చెరువుకట్ట వద్ద జంగిల్ క్లియరెన్స్ పనులు స్థానిక సర్పంచ్ పాలకీర్తి శంకర్ ఆధ్వర్యంలో శుక్రవారం ముమ్మరంగా జరిగాయి. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమవటం, దీనికి తోడు సీజనల్ వ్యాధులు కూడా ప్రభలే అవకాశం ఉండడంతో ముందు జాగ్రత్తగా మండల కేంద్రంలో పలుచోట్ల జంగిల్ క్లియరెన్స్ పనులతో పాటు శానిటేషన్ పనులకు సర్పంచ్ శ్రీకారం చుట్టారు. గ్రామస్తులు కొందరు ఇష్టానుసారం వారి ఇండ్లలోనే వ్యర్థాలను రోడ్డు పక్కన పడవేస్తూ ఉండటంతో అటుగా ప్రయాణించే వాహన చోదకులకు, బాటసారులకు దుర్గంధం వెధజల్లుతూ తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తున్నాయి. దీనికి తోడు చిల్లచెట్లు కూడా భారీగా పెరిగి ఉండటంతో సమస్యను గ్రహించిన సర్పంచ్ ఈ పనుల ప్రారంభించారు. దీనిలో భాగంగా తొలుత కందుకూరులో ఎస్టీ కాలనీ వద్ద నుండి గ్రామ శివారు వరకు రోడ్డుకి ఇరువైపులా గల చెత్తాచెదారాలను తీసివేసి చిల్ల చెట్లను పిచ్చి మొక్కలను జెసిబి సహాయంతో సర్పంచ్ శంకర్ దగ్గర ఉండి తీయించి వేశారు. అదేవిధంగా ఎస్.డబ్ల్యూ.పీ.సీ చిన్న చెరువుకట్ట వద్ద కూడా పిచ్చిమొక్కలు, చిల్లచెట్లు ఇష్టానుసారం పెరిగి ఇబ్బందిగా మారడంతో వాటిని కూడా సర్పంచ్ తీయించివేసి, విశాలమైన రహదారి ఉండేలా ఏర్పాటు చేశారు. ఈ జంగిల్ క్లియరెన్స్ మరియు శానిటేషన్ పనులను స్థానిక పంచాయతీ సెక్రటరీ పరసు మహేష్ వారి సిబ్బంది పర్యవేక్షించారు. వీటితోపాటు పంచాయతీ పరిధిలో ఉన్న మరికొన్ని పనులను కూడా ఇదేవిధంగా త్వరితగతిన చేయించడం జరుగుతుందన్నారు. గ్రామస్తులు కూడా తమ ఇండ్లలోనే చెత్త వ్యర్థాలను ప్రధాన రహదారుల పక్కన వేసి ఇబ్బందులు కలిగించవద్దని సర్పంచ్ శంకర్ పంచాయతీ ప్రజలను కోరారు.

# అక్రమాల బారి నుంచి ప్రజల్ని కాపాడాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

### చిలకలూరిపేట మున్సిపల్ అధికారులతో ప్రత్తిపాటి పుల్లారావు సమీక్ష

### అనధికార లే అవుట్లు ఉండటానికి వీల్లేదు అని హెచ్చరిక: ప్రత్తిపాటి







**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి 09**
రాష్ట్రవ్యాప్తంగా ఐదేళ్లుగా అంతుదరి లేకుండా సాగిపోతున్న భూ అక్రమాలు, పెద్దఎత్తున సాగుతున్న అడ్డగోలు రిజిస్ట్రేషన్లను ఆపి ప్రజలు నష్టపోకుండా చూడాలన్నదే ప్రభుత్వం ఉద్దేశంగా తెలిపారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. రాష్ట్ర మంత్రివర్గం 22ఏ జాబితాలోని భూముల రిజిస్ట్రేషన్లను నిలుపుదల చేసినా, అక్రమ లేఅవుట్లపై కఠిన చర్యలు తీసుకుంటున్నా అదే కారణమన్నారాయన. ఇది గిట్టని వైకాపా నాయకులు వారి హయాంలో నిబంధనలకు విరుద్ధంగా వెంచర్లు వేసిన వాళ్లు, అడ్డగోలుగా భూ లావాదేవీలు నిర్వహించిన వారు ప్రభుత్వంపై, అధికార పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులను లక్ష్యంగా చేసుకుని దుష్ప్రచారం చేస్తున్నారని, అయినా చర్యలపై వెనకడుగు వేసేది లేదన్నారు. మరీ ముఖ్యంగా ప్రభుత్వం, అసైన్డ్ భూములను కొట్టేసి వేసిన వెంచర్ల విషయంలో ఎవర్ని వదిలిపెట్టే ప్రసక్తే ఉండదన్నారాయన. శుక్రవారం చిలకలూరిపేట పురపాలక కార్యాలయంలో ప్రత్తిపాటి పుల్లారావు సమీక్ష సమావేశం నిర్వహించారు. మున్సిపల్, పట్టణ ప్రణాళిక, శానిటరీ, ఇంజినీరింగ్ విభాగాల అధికారులతో పలు అంశాలపై చర్చించి దిశానిర్దేశం చేశారు. ఈ సందదర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని పరిస్థితి చిలకలూరిపేటలోనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై పట్టణ పరిధిలో ఎక్కడా అనధికార లేఅవుట్లు ఉండటానికి వీల్లేదని హెచ్చరించారు. వ్యవసాయ భూమి 12 సెంట్లపైనే రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉంటే చిలకలూరిపేటలో 2, 3 సెంట్లు కూడా రిజిస్ట్రేషన్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారికంగా ఎన్ని లేఅవుట్లు పెట్టుకున్నా అభ్యంతరం లేదన్నారు. ఎకరమైనా, 2 ఎకరాలైనా అధికారికంగా ఉండాలని, వాటికి రహదారుల వంటి సౌకర్యాలు ఉండాలన్నారు. అనధికారికంగా వేసిన లేఅవుట్ల కారణంగా పట్టణం అభివృద్ధి చెందడానికి అవకాశం లేకుండా పోతుందన్నారు. అనధికార లేఅవుట్లు వేసి 33 శాతం మున్సిపాలిటీకి కడుతున్నారని, అక్కడ రహదారులు, దీపాలు, మురుగుకాల్వలు, తాగునీరు కూడా రాదన్నారు. గత ఐదేళ్లలో చిలకలూరిపేటలో ఒక్క లేఅవుట్ కూడా అధికారికంగా ఉంది లేదని.. మొత్తం అనధికార లేఅవుట్లేనని వివరించారు. అందులో కొనుగోలు చేసిన వారు ఎప్పటికీ ఇల్లు కట్టుకోలేరని... వసతులు రావన్నారు. కొన్నిచోట్ల ఎకరానికి 80సెంట్లు విక్రయిస్తున్నారని, అక్కడికి వెళ్లేందుకు సరైన రహదారి కూడా ఉండట్లేదని, ఆ పరిస్థితులు మారాలన్నారు. అలానే సచివాలయాల పరిధిలో అనేక సమస్యలు ఉన్నాయన్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి వాటన్నింటినీ కమిషనర్ తన దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. ప్రతి సమస్యకు పరిష్కారం చూపాల్సిన బాధ్యత సచివాలయ ఉద్యోగులపై ఉందన్నారు. అందుకనే నెలలో 4–5 సచివాలయాలను సందర్శిస్తానని, అక్కడికి స్థానిక ప్రజలను పిలిచి అక్కడ సమస్యలు ఏం ఉన్నాయి, వాటిని పరిష్కారం చేయాల్సిన బాధ్యత స్థానిక సచివాలయ సిబ్బందిపైనే ఉంటుంద్నారు. రహదారులను శుభ్రం చేయడంతోపాటు డంపింగ్ చేసే విషయంలో చంద్రబాబు ప్రభుత్వంలో మొదటి ప్రాధాన్యత ఉంటుందన్నారు. శానిటేషన్ నిర్వహణలో ఫిర్యాదులు రావడానికి వీల్లేదన్నారు. ఎక్కడ కూడా వీధి దీపం పోయిందనే ఫిర్యాదు రాకూడదన్నారు. దోమల బెడద వీలైనంత వరకు తగ్గించాలని, అందుకు అనుగుణంగా ఫాగింగ్ చేయాలన్నారు. వీలైనంత వరకు ట్రాఫిక్‌కు ఆటంకం లేకుండా వెనక్కి పెట్టుకోవాలని దుకాణదారులకు సూచించారు. పట్టణంలో ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా ఉన్నంతవరకు ఎలాంటి అద్దెలు చెల్లించకుండా వాడుకోవచ్చని, జాతీయ రహదారి సర్వీస్ రోడ్‌లో కూడా అద్దెలు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. అనధికార కుళాయిల విషయంలో చర్యలు అవసరమని సూచించారు ప్రత్తిపాటి. కొత్త కనెక్షన్ కోసం కావాలంటే అప్లై చేసుకోవాలని చెప్పాలని, వాటిని ఇప్పించేందుకు చర్యలు తీసుకుందామన్నారు. ఎక్కడ దీపం పోయినా తక్షణమే వేయాలన్నారు. అదేవిధంగా శానిటేషన్ వర్కర్లు ఎక్కడ పనిచేయకపోయినా మున్సిపల్ అధికారులదే బాధ్యతని తెలిపారు. పౌరసేవలకు అవసరమైన నిధులను తాము సమకూరుస్తామని చెప్పారు. పొరుగుసేవల సిబ్బందిలో ఎవరు పనిచేయకపోయినా తొలగించే హక్కు అధికారులకు కల్పిస్తున్నామన్నారు. శానిటేషన్ మేస్త్రీ అయినా వర్కర్ అయినా పని చేయాల్సిందేనని నిష్కర్షగా తేల్చిచెప్పారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నంతకాలం తాగునీటి సమస్య రానివ్వబోమని అన్నారు. కొత్త పింఛన్లు మంజూరుకు ఏ సమయంలోనైనా ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో ఉదయం 10 గంటల్లోగా డంపింగ్ కూడా పూర్తి చేయాలన్నారు. పట్టణంలో ఎక్కడ చెత్తచెదారం కనిపించినా చర్యలు తప్పవన్నారు. సచివాలయాల పరిధిలో సంబంధిత అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు.

# క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసానికి దోహదపడతాయి

### ఎంఈవో కె లక్ష్మి -పండుగ వాతావరణంలో ప్రారంభమైన ఏఐఎస్ఎఫ్ క్రీడా,సాంస్కృతిక వేడుకలు






**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి ఆగస్టు 09**
క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసానికి దోహదదతాయని, క్రీడా స్ఫూర్తితో పోటీల్లో క్రీడాకారులు పాల్గొనాలని చిలకలూరిపేట ఎంఈవో కె లక్ష్మి చెప్పారు. ఏఐఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవం, స్వాతంత్ర్య దినోత్సవం ను పురస్కరించుకొని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నాలుగు రోజుల పాటు నిర్వహించే నియోజకవర్గ స్థాయి క్రీడా , సాంస్కృతిక వేడుకలు శుక్రవారం పట్టణంలోని సాదినేని చౌదరయ్య పబ్లిక్ స్కూలో పండుగ వాతావరణంలో ప్రారంభమయ్యాయి. తొలిరోజు వాలీబాల్, త్రోబాల్ పోటీలను ఎంఈవో ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని, వాలీబాల్ ఆడి క్రీడాకారులను ఉత్సహ పరిచారు., ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, అందుకు తల్లిదండ్రులు కూడా సహకరించాలని కోరారు. చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని, క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని తెలిపారు.క్రీడా , సాంస్కృతిక వేడుకలు నిర్వహిస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులను ఆమె అభినందించారు. నియోజకవర్గంలో నలు మూలల నుంచి 40 క్రీడా జట్లు పోటీల్లో పాల్గొన్నాయి.పోటీలు హోరాహోరాగా కొనసాగుతున్నాయి. పోటీలను వ్యాయమ ఉపాధ్యాయుల సంఘం షేక్ ఖాదర్ మస్తాన్, పీఈటీలు రాజు, డీవీ రాజు, నాగరాజు, మనోహర్, ఆనంద్, షలోమి, అస్మిత్‌లు పర్యవేక్షించారు. కార్యక్రమంలో సీపీఐ ఏరియా ఇన్‌చార్జి కార్యదర్శి నాగభైరు సుబ్బాయమ్మ, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాసర్జి, ఇన్‌చార్జి బి భగత్‌సింగ్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి బాబురావు, సీపీఐ పట్టణ కార్యదర్శి పేలూరి రామారావు, నాయకులు నాయుడు శివ, ఆరాధ్యుల రామకృష్ణ, ఏఐఎస్ఎఫ్ ఏరియా అధ్యక్షుడు మేకపోతుల నాగేశ్వరరావు, కార్యదర్శి తలాని డాపి,. నాయకులు ఎం సాయినాయక్, మధు, లోకేష్‌నాయక్, పి గోపి, సాహిత్, జాన్‌వెస్లీ, చౌదరయ్య పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ బాష తదితరులు పాల్గొన్నారు.

## అవయవ దాతలకు సత్కారాలను ప్రకటించిన రాష్ట్రప్రభుత్వంకు అభినందనీయం

**దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డా..గొట్టిపాటి లక్ష్మీ**



**దర్శి ,పెన్ పవర్ ఆగస్టు 9:**
బ్రెయిన్ డెత్ సంభవించిన అవయవ దాతల కిడ్నీ, లివర్, ఊపిరితిత్తులు, గుండె లాంటి అవయవాల మార్పిడితో వేలాది మందికి పునర్జన్మను అందిస్తున్న అవయవ దాతలను వారి కుటుంబ సభ్యులను ఘనంగా సత్కరించాలని అవయవదాతల అంతిమ సంస్కారాన్ని అధికార లాంచనాలతో నిర్వహించాలని, అవయవ దాతల కుటుంబ సభ్యులకు పదివేల రూపాయలు అందించాలని ఆదేశిస్తూ ఈనెల 8వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జి.ఒ.యం యస్ నంబర్ -95 ను డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ స్వాగతించారు. ఈ ఉత్తర్వులు ద్వారా అవయవ దాన కార్యక్రమం మరింత వేగవంతం అవుతుందని తెలిపారు. అవయవ దాత అంతిమ సంస్కారం కు ఆర్డిఓ స్థాయిపై అధికారి హాజరు అవ్వాలని, ఆసుపత్రి నుండి స్మశానం వరకు ఉచిత వాహనాన్ని ఏర్పాటు చేయాలని, కుటుంబ సభ్యులకు యోగ్యత పత్రం, మెమెంటోను అందించాలని ప్రభుత్వ ఉత్తర్వులో పేర్కొనడం హర్షనీయమన్నారు. జిల్లా కలెక్టర్ అవయవదాత ఫోటోతో వారు అందించిన అవయవాల వివరాలను పేర్కొంటూ పత్రికా ప్రకటన చేయాలని, అవయవదాతలకు స్ఫూర్తిని అందించే సందేశాన్ని ప్రచురింప చేయాలని పేర్కొనడం అభినందనీయమన్నారు. ప్రపంచంలో స్వీడన్, అమెరికా, జపాన్ లాంటి దేశాలలో అవయవ దానాలు అత్యధికంగా జరుగుతుంటే భారతదేశంలో ప్రతి 10 లక్షల మందిలో ఒక్కరే శరీర దానాన్ని చేస్తున్నారని వివరించారు. ప్రభుత్వం ప్రకటించిన సత్కారాలు, గౌరవాలతో మరింత మంది అవయవ-శరీర దానాలకు ముందుకు వస్తారని డాక్టర్ లక్ష్మీ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# భేటీ బచావో బేటి పడావో పై శిక్షణ కార్యక్రమం





**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 9**
బేటి బచావో బేటి పడావో 100 రోజుల అవగాహన కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని బాలసదన్ లో శుక్రవారం ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రివెన్షన్ ఆఫ్ సెవరాల్ హెరాస్మెంట్ యాక్ట్ వర్క్ ప్లేస్ 2013 బాల్య వివాహ నిరోధక చట్టం, పోస్కో చట్టం, చైల్డ్ ఎడాప్షన్ పై కందుకూరు ప్రాజెక్టులో అంగన్వాడి కార్యకర్తలు, ఎంఎస్కే, ఏఎన్ఎం లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు ఇన్చార్జి సిడిపిఓ ప్రభావతి, ఆర్ ఐ నరసయ్య, ట్రాఫిక్ ఎస్ఐ ఎడ్వర్డ్, ఐసిడిఎస్ పిఓ సిహెచ్ సమతా, అడ్వకేట్ మంజుల, సోషల్ వర్కర్ పావని కుమారి తదితరులు మహిళలపై




జరుగుతున్న వేధింపుల నివారణ చట్టం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్స్ షకీలా బేగం, సునీత, లక్ష్మీ దేవమ్మ, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పేద విద్యార్థినికి "వాసుపల్లి" రూ. 5000 సాయం



**విశాఖ సిటీ, పెన్ పవర్, ఆగస్టు 09 :**
పేదవాళ్ళకి విద్య, వైద్యం కోసం సాయం అందించడంలో ఎప్పుడు ముందుండే వాసుపల్లి గణేష్కుమార్ రూ. రూ. 5000 వేలు ఆర్థిక సాయం చేశారు. ఆశీలమెట్ట కార్యాలయంలో శుక్రవారం ఉదయం 39వార్డు ఓల్డ్ పోస్టాఫీసు కి చెందిన మైనార్టీ మహిళ ఎం.డి ఫాతిమా కూతురి (సైమా సారా) చదువు కోసం 5000 సొంత నిధులు అందజేశారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్కుమార్ మాట్లాడుతూ దక్షిణం లో చాలామంది పేదలు ఉన్న నగరమని, వారి కోసం తన వంతు సాయంగా విరాళామందిస్తు న్నానని వెల్లడించారు. పిల్లలకు మంచి విద్యను అందించి తోటి వారికి సహాయం అందించే గొప్ప స్థాయికి ఎదిగేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాల ని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ముజీబ్ ఖాన్, వైసిపి నాయకులు గనగళ్ల రామరాజు, రాము, షకీల్, వేణు తదిత రులు పాల్గొన్నారు.

## క్వారీ చెరువులో పడి వ్యక్తి మృతి

**మృతి పై పలు అనుమానాలు!**

**అనుమానస్పద మృతి గాకేసు నమోదు**

**ప్రమాదబరితంగా రామకృష్ణ పురం క్వారీ చెరువు**





**విశాఖ తూర్పు పెన్ పవర్ ఆగస్టు 9**
తూర్పు నియోజకవర్గం 13వ వార్డు శివారు ప్రాంతం రామకృష్ణాపురం లో క్వారీ చెరువులో పడి ఒక వ్యక్తి మృతి చెందాడు.ఆరిలోవ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం సాయంత్రం కొందరు వ్యక్తులు గంజాయి సేవించి అటుగా వెళుతున్న బ్లూ కోర్ట్ పోలీసులను చూసి పరుగులు తీసి చెల్లాచెదురైనట్లు ఈక్రమంలో ఒక వ్యక్తి ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందినట్లు తెలిపారు. ఆ వ్యక్తి మృతదేహం బయటపడే వరకు చెరువులో పడినట్లు తెలియలేదని, స్థానికుల సమాచారం మేరకు శుక్రవారం సాయంత్రం మృతదేహం చెరువులో తేలడంతో బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ తరలించినట్లు పేర్కొన్నారు. కాగా మృతి చెందిన వ్యక్తి నగరంలోని హెచ్.పీ కాలనీలో నివాసం ఉంటున్న సాయినాథరెడ్డి(27) గా తెలిసింది.మృతుడు గంజాయికి,మద్యానికి అలవాటు పడినట్లు తెలియవచ్చిందన్నారు.మృతికి గల కారణాలను పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## ఆదివాసి దినోత్సవం సందర్భంగా దుడ్డు సత్యనారాయణ 12వ పాట విడుదల

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు9**
అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండల కేంద్రంలో గల కళ్యాణ మండపంలో నిర్వహించిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో మన్యం గాయకుడు దుడ్డు సత్యనారాయణ రచించి పాడిన 12వ పాటను ఆవిష్కరించారు. గూడెం కొత్త వీధి మండల డిప్యూటీ తహసిల్దార్ కుమారస్వామి, గూడెం కొత్తవీధి సిఐలు అప్పలనాయుడు, అశోక్ కుమార్, గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు లోచల రామకృష్ణ, ముక్కలి గణేశ్వరరావు,సభాధ్యక్షులు రామరాజు ఇతర విశిష్ట అతిధుల చేతుల మీదుగా 12వ పాటను ఆవిష్కరించారు. అనంతరం దుడ్డు సత్యనారాయణ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దుడ్డు సత్యనారాయణ మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసీ దినోత్సవం రోజున గూడెం కొత్తవీధి మండలంలో తన 12వ పాటను ఆవిష్కరించటం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన ఉద్యోగుల సంఘం, ఉపాధ్యాయుల సంఘం, ఆదివాసి జేఏసీ సంఘం ప్రతినిధులు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.





# వీధి దీపాల నిర్వహణ పై అసంతృప్తి -జి.వి.ఎం.సి కమిషనర్

**విశాఖ సిటీ, పెన్ పవర్, ఆగస్టు 09**
వీధి దీపాల నిర్వహణ సరిగా లేదని జి.వి.ఎం. సి కమిషనర్ పి.సంపత్ కుమార్ అసంతృప్తి వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని సిటీ ఆపరేషన్స్ సెంటర్ నందు జివిఎంసి ప్రధాన ఇంజనీరు వినయ కుమార్ తో కలిసి నగరంలో రాత్రి చీకటి పడిన తరువాత వీధి దీపాల నిర్వహణపై సూక్ష్మ పరిశీలన చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ సి.ఒ.సి. నందు స్క్రీన్ పై పలు జంక్షన్లను పరిశీలిస్తూ నగరంలో వీధి దీపాల నిర్వహణ సరిగా లేదని, ప్రజలు చాలా ఇబ్బం దులు గురవుతున్నారంటూ అధికంగా ఫిర్యాదు లు వస్తున్నాయన్నారు. పలుచోట్ల వీధి దీపాలు వెలగడం లేదని ఇది ప్రధాన సమస్యగా నగరం లో తలెత్తి ప్రజల నుండి వీధి దీపాలు వెలగడం లేదని ప్రత్యేకంగా పిర్యాదులు వచ్చే వరకు వేచి చూడకుండా నిత్యం వీధి దీపాలు వెలిగేలా చర్యలు చేపట్టాలని బ్రిడ్జ్ అండ్ రూఫ్ కంపెనీ నిర్వాహకులకు ఆదేశించారు. వీధి దీపాల నిర్వహణకు నగరంలో సీ.సీ.ఎం.ఎస్ బాక్సులు 5965 ఉండగా 5898 బాక్సులు పనిచేస్తున్నా యని, 68 బాక్సులు పనిచేయడం లేదని తద్వారా 3600 వీధి దీపాలు వెలగలేనట్టు నేడు సిటీ ఆపరేషన్ సెంటర్ ద్వారా కమీషనర్ గుర్తిం చి బ్రిడ్జ్ అండ్ రూఫ్ కంపెనీ నిర్వాహకుల పై అసంతృప్తిని వ్యక్తం చేశారు. బ్రిడ్జ్ అండ్ రూఫ్ కంపెనీ సిబ్బంది ప్రతిరోజూ వీధిలైట్లు పై పర్య




వేక్షిస్తున్నారా లేదా అని ఆరా తీస్తూ ఇకపై కొంతమంది ఆ కంపెనీ సిబ్బంది సిటీ ఆపరేషన్స్ సెంటర్లో విధులు నిర్వహించేలా చూడాలని ప్రధాన ఇంజనీరు వినయ్ కుమార్ కు కమిషనర్ ఆదేశించారు. ప్రతిరోజు వీధిలైట్లు పై సిటీ ఆపరేషన్ సెంటర్ నకు వచ్చే ప్రజా ఫిర్యాదుల ను బ్రిడ్జి అండ్ రూఫ్ నిర్వాహకులకు తెలియ పరచాలని, రేపటి నుండి వార్డు ఎమినిటీస్ కార్యదర్శుల ద్వారా వెలగని వీధి దీపాలను గుర్తించి ఆ వివరాలతో బ్రిడ్జ్ అండ్ రూఫ్ కంపెనీ సిబ్బంది రోజూ చేపట్టిన వీధి దీపాల వివరాల ను సరిపోల్చి సమస్యలను




గుర్తించాలని ఆ దిశగా సి.ఒ.సి. నందు రాత్రి సమయములలో 5 మంది ఆపరేటర్లు సూక్ష్మ పరిశీలన చేయాలని కమీషనర్ సి.ఒ.సి. నిర్వాహకులకు ఆదేశించారు.
వారం రోజుల్లో వీధిలైట్లు సంపూర్ణంగా వెల గాలని ఆ దిశగా విధులు నిర్వహించాలని బ్రిడ్జ్ అండ్ రూఫ్ కంపెనీ ప్రతినిధులను ఆదేశించా లని ప్రధాన ఇంజనీర్ కు కమీషనర్ ఆదేశించారు. ఈ పరిశీలనా కార్యక్రమంలో కార్య నిర్వాహ క ఇంజనీర్ ఏడుకొండలు, బ్రిడ్జ్ అండ్ రూఫ్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# అర్క ఫౌండేషన్ 3వ వార్షికోత్సవం



**గాజువాక, పెన్ పవర్ ఆగస్టు 09 :**
ఆర్కే ఫౌండేషన్ 3వ వార్షికోత్సవ వేడుకలు 74 వ వార్డు దయాళ్ నగర్ లో ఘనంగా నిర్వహిం చడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాజువాక తహశీల్దార్ మరియు మండల మేజిస్ట్రేట్ శ్రీవల్లి, ప్రత్యేక ఆహ్వాని తులుగా, న్యూపోర్ట్ సి.ఐ. దాలిబాబు, సావిత్రి బాయి పూలే ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్పర్సన్ అండ్ ఆల్ ఇండియా శరీర మరియు అవయవ దానం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గూడూరు సీతామహాలక్ష్మి, మెడికల్ ఆఫీసర్ పెదగంట్యాడ (యూ పీ హెచ్ సీ) పి.హేమలత, రక్తదాన చైతన్య కర్త వినోద్ బాలు, సరస్వతి విద్యాని కేతన్, వి.వి.యస్ సూరిబాబు, స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న గులిమి చరణ్ కుమార్, జి.యస్ ఫౌండేషన్ అనాధ ఆశ్రమ వ్యవస్థాపకులు జి.యస్ రాజు, సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి శ్రీమతి కన్యాకుమారి ఈ కార్యక్రమానికి విచ్చేసారు. ముందుగా గాజువాక తహశీల్దార్ మరియు మండల మేజిస్ట్రేట్ శ్రీమతి శ్రీవల్లి చేతుల మీదుగా జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్ర మం ప్రారంభించారు. అనంతరం ఆకాంక్ష కార్యక్రమం ద్వారా తండ్రి మరణించి 6 వ తరగతి మనోజ్ అనే విద్యార్థి కి ఐదు వేల రూపాయలు చెక్కు అతిధులు చేతులు మీదుగా అందించారు, అలానే పదవతరగతి, ఇంటర్, కాంపిటీటివ్ ఎగ్జామ్స్ లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థిని విద్యార్థులకు "సరస్వతీ ప్రతిభా" అవార్డులు ప్రధానం చేస్తూ ప్రోత్సాహకం ఇవ్వడం జరిగింది, అలానే వివిధ రంగాల్లో సేవలు చేసిన వారికి అర్క- అత్యు త్తమ సేవా పురస్కారాలు ప్రధానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తహశీ ల్దార్ శ్రీవల్లి మాట్లాడుతూ ట్రస్ట్ కార్యక్రమాలు చాలా బాగు న్నాయి అని ప్రశంసించారు అలానే ఎటువంటి సహాయం కావాలన్నా నన్ను సంప్రదించండి అని తెలియజేసారు, న్యూపోర్ట్ సి.ఐ దాలిబాబు ప్రసంగిస్తూ ట్రస్ట్ కార్యక్రమాలు లో నేను కూడా ఇక పై పాలు పంచుకుంటాం అని తెలియజేసా రు అలానే ట్రస్ట్ కి అన్నీ విధాలుగా తోడు గా ఉంటా అని తెలియజేసారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న గూడూరు సీతామహాలక్ష్మి సందర్భం గా శరీర, అవయవ దానం యొక్క ప్రాముఖ్యత తెలియజేసారు, రక్త చైతన్య రక్త వినోద్ బాలు మాట్లాడుతూ ఇంత చక్కటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న ట్రస్ట్ కి మన సహాయ సహకారా లు అందించాలి అని ప్రజలను కోరారు, సరస్వ తి విద్యానికేతన్ వి.వి.యస్ సూరిబాబు మాట్లాడుతూ ట్రస్ట్ కి నిరంతరం నా యొక్క పూర్తి సహకారం ఉంటుంది అని తెలియజేసారు. 1.జి.యస్ ఫౌండేషన్ అనాధ ఆశ్రమ వ్యవస్థాపకులు జి.యస్ రాజు పిల్లలకు పుస్తకాలు, పెన్స్, బ్యాగులు తన వంతుగా డొనేషన్ చేసారు. 2. ఆల్ ఇండియా శరీర అవయవ దానం సంస్థ కార్యదర్శి శ్రీమతి కన్యాకుమారి ఐదు వేల రూపాయలు ట్రస్ట్ కి డొనేట్ చేసారు, 3. బ్రెయిన్ డెడ్ అయితే తరువాత తమ అవయవాలు దానం చేయడా నికి అర్క ట్రస్ట్ వ్యవస్థాపకులు మరియు అధ్యక్షులు యల్లపు నగేష్ మరియు ఏ బీ ఎస్ ట్యూషన్ ఆడారి బాలాశ్రీను ముందుకు వచ్చారు. 4. యారాడ బీచ్ లో తమ ప్రాణాలు కాపాడిన లైఫ్ గార్డు కి పెంటకోట కృష్ణ, బుద్దా నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు మూడు వేల రూపాయల క్యాస్ ఇస్తూ చిరు సత్కారం చేసారు. 5.పిల్లలు చేత సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు, కార్యక్రమం లో పాల్గొన్న పిల్లలకు బహుమతులు ప్రధానం చేసారు.. 6. ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థి ని విద్యార్థులకు ప్రతిభా అవార్డు తో పాటు ప్రోత్సాహం కూడా అందించారు,ఈ కార్యక్ర మంలో అర్క ఫౌండేషన్ వ్యవస్థాప కులు, అధ్యక్షులు యల్లపు నగేష్, ఆడారి బాలా శ్రీను,ఆకాంక్ష డైరెక్టర్ ఆడారి కార్తిక్, భరోసా డైరెక్టర్ భీశెట్టి యశ్వాంత్, ఫైనాన్స్ కమిటీ సభ్యులు కారి దుర్గా రావు, కోనా జగదీష్, పెంటకోట సోమినాయుడు, అర్క మహిళా సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు హేమంత, ఆళ్ళ మాధవి, అర్క వైజాగ్ వెస్ట్ సభ్యులు రవి , శ్రీను, వెంకట కృష్ణ, అంబటి శ్రీను గ్రామ పెద్దలు అనపర్తి త్రినాథ్ గారు, ఆడారి సత్యనారాయణ, రాపేటి సత్యనారాయ ణ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆదివాసి దినోత్సవం రోజు మొక్కలు నాటిన ఎస్ఐ కె రవీంద్ర

**ఉపాధి హామీ పథకం ద్వారా**

**మొక్కల పంపిణీ కార్యక్రమం**

***మండలంలో గల 23 పంచాయితీ పరిధిలో రెండవ విడతలో 50 మంది రైతులకు 35వేల మొక్కలు పంపిణీ***






**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 09**
ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని ముంచంగిపుట్టు మండల ఎస్సై కే రవీంద్ర మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. కించాయి పుట్టు పంచాయితీ, పాత ముంచంగిపుట్టు గ్రామంలో ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్ఐ రవీంద్ర మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రభుత్వం పంపిణీ చేస్తున్న మొక్కలు గిరిజన రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ అధికారులు మాట్లాడుతూ మండల పరిధిలో గల 23 పంచాయితీలలో రెండవ విడతకు గాను 50 మంది రైతులకు 35000 పైబడి మొక్కలు పంపిణీ చేశామన్నారు. వనుగుమ్మ, రంగబయలు, పనసపుట్టు, కిలగాడ, దారెల, కించాయిపుట్టు, కుమడ, సుజనకోట పంచాయతీ గ్రామాలలో గిరిజన రైతులు 441 మంది లబ్ధిదారులకు 436.5 ఎకరాలకు సరిపడా మొక్కలను ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లు పంపిణీ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఓ పి ఆర్ డి వంతల చిన్నా, సూపర్వైజర్ ఫీల్డ్ అసిస్టెంట్లు, పొదలం, రుక్మందర్, వసంత, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్న రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్

**విశాఖ సిటీ, పెన్ పవర్ ఆగస్టు 09**
పోలీసు పరేడ్ మైదానంలో జరగబోయే స్వా తంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి ఆగస్టు 15 తేదీన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించను న్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సంద ర్భంగా ఆయా జిల్లాలకు పతాకావిష్కరణ నిమిత్తం మంత్రులను నామినేట్ చేస్తూ రాష్ట్ర పరిపాలనా విభాగం శుక్రవారం ప్రత్యేక ఉత్తర్వు లు జారీ చేసింది. ఈ మేరకు విశాఖపట్నం జిల్లాకు రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ను నామినేట్ చేసినట్లు ఉత్తర్వుల్లో పేర్కొంటూ జిల్లా కలెక్టర్లు చర్యలు చేపట్టాల్సిందిగా తెలియ జేసింది. ఈ క్రమంలో రాష్ట్ర రెవెన్యూ మంత్రి సమక్షంలో విశాఖలో జిల్లా స్థాయి వేడుకలను నిర్వహించేందుకు, ఆయన చేతుల మీదుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది.

## జి.వి.ఎం.సి అదనపు కమిషనర్గా బాధ్యతలు స్వీకరించిన డి.వి.రమణమూర్తి





**విశాఖ సిటీ, పెన్ పవర్, ఆగస్టు 09 :**
మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ గా డి.వి.రమణమూర్తి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.బాధ్యతలు స్వీకరిం చడానికి ముందుగా జి.వి.ఎం.సి కమిషనర్ పి.సంపత్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలోనే పరిశుభ్ర నగరంగా ఇప్పటి వరకు జివిఎంసికి స్వచ్ఛ సర్వేక్షన్లో మంచి ర్యాంకులు లబిస్తున్నా యని, ఈ ఏడాది జరుగబోయే 2024 స్వచ్ఛ సర్వేక్షన్ లో కూడా విశాఖ నగరానికి ఉత్తమ స్థానం సాధనకు కృషి చేయాలని తెలిపారని, ప్రజారోగ్య విభాగంలో పారిశుద్ధ కార్మికులు, ఉద్యోగులు, సిబ్బంది పని తీరును మెరుగుపర చాలని, విశాఖ నగర స్వచ్ఛతకు కృషి చేయాల ని, ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి క్లాప్ వాహనాల ద్వారా నిర్ణీత సమయంలో చెత్త సేకరణ జరిగే లా చర్యలు చేపట్టాలని, అలాగే రెవిన్యూ వసూళ్లను పెంచే దిశగా సమర్థవంతంగా విధు లు నిర్వర్తించాలని కమిషనర్ సూచించారని ఆయన తెలిపారు.

# హర్ ఘర్ తిరంగా కాన్వాస్ ప్రారంభం





***తొలి సంతకం చేసి స్ఫూర్తినింపిన***

***జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్***

**విశాఖ సిటీ,పెన్ పవర్, ఆగస్టు 09**
హర్ ఘర్ తిరంగా విశిష్ఠతను, ఉద్దేశాన్ని తెలుపుతూ శుక్రవారము 09 నుంచి 15 వ తేదీ వరకు చేపట్టబోయే కాన్వాస్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ శుక్రవారం ప్రారంభించారు. కలెక్టరేట్ ప్రాంగణం లో ఏర్పాటు చేసిన హర్ ఘర్ తిరంగా సైన్ బోర్డు పై తొలి సంతకం చేసి అందరిలో స్ఫూర్తి నింపారు. ఆయనతో పాటు జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, టూరిజం రీజినల్ డైరెక్టర్ శ్రీనివాస్ ఫణి, జిల్లా టూరిజం అధికారిని జ్ఞాన వేణి ఇతర అధికారులు కాన్వాస్ సైన్ బోర్డ్ పై సంతకాలు చేశారు. హర్ ఘర్ తీరంగా కార్యక్ర మ విశిష్ఠతను, ప్రాధాన్యతను తెలుపుతూ ప్రజలందరినీ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఇతర జిల్లా స్థాయి అధికారులు జాతీయ పతాకంతో సెల్ఫీ తీసుకున్నారు.